# తెలుగు నేషనల్ న్యూస్
National NEWS
జాతీయ దినపత్రిక
TELUGU NATIONAL NEWS
RNI No: APTEL/26/A3057

సంపుటి : 01 సంచిక : 75 ఎడిటర్ : యం. ఏ. ఖాజా మొహిద్దిన్ పేజీలు : 08, వెల రూ. 3రూ/ ఆదివారం - 16 - ఆగష్టు - 2026


## జెన్-జీ శక్తితోనే మార్పు.. అవినీతి, కులాలపై పోరాటమే నిజమైన స్వేచ్ఛ



- తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో విజయ్
- చెన్నైలోని చారిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- అవినీతిని అంతమొందించడం రెండో స్వాతంత్ర్య పోరాటం లాంటిదేనన్న విజయ్
- స్వాతంత్ర్య సమరయోధుల పింఛనును రూ. 23 వేలకు పెంచుతున్నట్లు ప్రకటన

## ఎర్రకోట నుంచి ప్రధాని వరాల జల్లు.. యువత, టెక్నాలజీ, క్రీడలే లక్ష్యంగా కీలక ప్రకటనలు



- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని కీలక ప్రకటనలు
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని హామీ
- 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం లక్ష్యం, క్రీడా ప్రతిభ అన్వేషణకు కొత్త పథకం
- దేశవ్యాప్తంగా కోటి మంది యువతకు ఏఐలో నైపుణ్య శిక్షణ

## విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు అందించిన మంత్రి లోకేశ్



- విజయవాడలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి
- ప్రభుత్వ శాఖల ప్రగతిని వివరిస్తూ సాగిన శకటాల ప్రదర్శన
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు

# 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దాం

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ: సీఎం చంద్రబాబు

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ
- వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభావంతులైన పోలీసులకు పతకాల ప్రదానం



అమరావతి: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మిగతా 2 లో



2లో

## ఏడాదిలో 87 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు, రూ.3,095 కోట్ల వ్యయం

- 'స్త్రీ శక్తి'కి ఏడాది పూర్తి.. ఏపీలో రోజూ 24 లక్షల మంది మహిళల ఉచిత ప్రయాణం
- ఏడాది పూర్తి చేసుకున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం
- ప్రతిరోజూ సగటున 24 లక్షల మంది మహిళలు వినియోగం
- మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్ ప్రయాణ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని ప్రభుత్వం వెల్లడించింది. పథకం తొలి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు

# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

## గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి

- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు



హైదరాబాద్: గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య మిగతా 2 లో

## ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!

- అవినీతిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- రూ.5 లక్షల ఇంటికి 500 నిబంధనలంటూ మండిపాటు
- భారీ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- రాజగోపాల్ మాటలతో ఏకీభవిస్తున్నానన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు మిగతా 2 లో

## బ్రిటీష్ కాలం నాటి కుట్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది: కవిత



2లో

- చరిత్రను అర్థం చేసుకున్నవారే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరన్న కవిత
- బ్రిటీష్ వారి విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రమైందని వ్యాఖ్య
- ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని మండిపాటు



## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది బండి సంజయ్

2లో

- నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందన్న బండి సంజయ్
- ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్న
- ప్రభుత్వం వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

### కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్

- ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య
- వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ



అమరావతి: బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని



## తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉంది.. భక్తులు పరిస్థితిని గమనించి రావాలి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

2లో

భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్న టీటీడీ చైర్మన్

వారాంతపు సెలవులతో తిరుమలకు పోటెత్తిన భక్తులు

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. 32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నదే తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వంతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## బ్రిటిష్ కాలం నాటి కుట్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది: కవిత

హైదరాబాద్: ఆంగ్లేయుల పాలనలో జరిగిన దారుణాలు, సమాజాన్ని ముక్కలు చేయడానికి వారు అవలంబించిన 'విభజించి పాలించే' కుట్రల గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మన చరిత్రను సరిగ్గా అర్థం చేసుకున్నప్పుడే మాత్రమే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలమని ఆమె అన్నారు. తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో కవిత పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెండు ప్రపంచ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలవంతంగా వాడుకుని వేలాదిమంది ప్రాణాలను బ్రిటీష్ వారు బలితీసుకున్నారని మండిపడ్డారు. వారు తెచ్చిన విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రతరమైందని, అడవుల్లో ప్రశాంతంగా జీవించే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. బ్రిటిష్ పాలకులు దేశం విడిచి వెళ్లినా, వారి ఆలోచనా విధానం ఇంకా అక్కడే ఉండిపోవడం విచారకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మాట్లాడేవారే గొప్ప అన్నట్లుగా చూస్తూ, మాతృభాష అయిన తెలుగు మాట్లాడేవారిని తక్కువ చేసి చూడడం ఆనాటి గులాంగిరీకి నిదర్శనమన్నారు. చర్మం రంగును బట్టి మనుషుల మధ్య వైషమ్యాలు సృష్టించిన ఆనాటి మైండ్‌సెట్‌ను వీడి, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది: పుతిన్

ఢిల్లీ: భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత్ అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆంద్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్–రష్యా అంతరిక్ష సహకారాన్ని వారు గుర్తుచేశారు. 1975లో ఆర్యభట ఉపగ్రహ ప్రయోగంతో మొదలైన సహకారం 1984లో రాకేశ్ శర్మ అంతరిక్షయాత్రతో మరింత బలపడిందని కికీనా చెప్పారు. ప్రస్తుతం గగన్‌యాన్ కోసం భారత వ్యోమగాములకు రష్యాలో శిక్షణ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్, రష్యా స్నేహం చిరకాలం కొనసాగాలని ఫెద్యాయెవ్ ఆకాంక్షించారు.

## విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు అందించిన మంత్రి లోకేశ్

విజయవాడ: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. విజయవాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి వ్యక్తిగతంగా పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న వారిని గుర్తించి గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో శనివారం జరిగిన ఈ వేడుకలు పండుగ వాతావరణంలో, అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నారా లోకేశ్ ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్, హోంగార్డ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ, యూత్ రెడ్ క్రాస్ సహా పలు విభాగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కవాతును పర్యవేక్షించి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వ పాలన, ప్రగతిని ప్రతిబింబిస్తూ వ్యవసాయం, వైద్యం, విద్య, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, అటవీ, రవాణా, పౌర సరఫరాలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, జలవనరుల శాఖల శకటాలు కనులవిందు చేశాయి. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, ఏపీ విపత్తు స్పందన దళం, విజయవాడ నగరపాలక సంస్థ, పోలీస్ కమిషనరేట్ డ్రోన్ నిఘా విభాగం శకటాలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలకు చేసిన నృత్యాలు, విన్యాసాలు ఆహూతులను అలరించాయి. చిన్నారుల ప్రదర్శనలు స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపాయి. కార్యక్రమం ముగింపులో, ముందుగా ప్రకటించిన విధంగా వివిధ శాఖలలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని మంత్రి నారా లోకేశ్ పేరుపేరునా అభినందించి, వారికి పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉంది.. భక్తులు పరిస్థితిని గమనించి రావాలి

తిరుపతి: శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. అయితే, భక్తులు తిరుమల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తమ యాత్రను ముందుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. దర్శన సమయంలో సంయమనం పాటిస్తూ, టీటీడీ సిబ్బందికి సహకరించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. వారాంతపు సెలవులు కావడంతో తిరుమలకు భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల శిలాతోరణం వరకు బారులు తీరాయి. ప్రస్తుతం దర్శన టికెట్లు, టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. ఆగస్టు 14వ తేదీన మొత్తం 73,699 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 39,884 మంది తలనీలాలు సమర్పించగా, హుండీ ద్వారా రూ. 4.03 కోట్ల ఆదాయం లభించింది. అదేవిధంగా, టీటీడీ మొత్తం 4.31 లక్షల లడ్డూలను విక్రయించగా, 2.41 లక్షల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించింది. భారీ రద్దీ ఉన్నప్పటికీ, భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, వైద్య సేవలు వంటి సౌకర్యాలను టీటీడీ నిరంతరాయంగా అందిస్తోంది. శుక్రవారం ఒక్కరోజే అశ్విని ఆసుపత్రిలో 3,559 మందికి వైద్య సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. రద్దీని క్రమబద్ధీకరించేందుకు, భక్తుల నిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు టీటీడీ అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు.

## ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!

హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5–6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిపై పోరాడతానని హెచ్చరించారు. తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని అన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిబంధనలు కఠినంగా పెడుతున్న ప్రభుత్వం భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న రాజగోపాల్ రెడ్డి మాటలు నిజమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారని చెప్పారు. తెలంగాణను రాహుల్ గాంధీ, ఏఐసీసీకి ఏటీఎంగా మార్చుకున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోదీ రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని చెబుతున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. మరి అలాంటి ఆరోపణలు వస్తున్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు జరిగినా ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించలేదన్నారు.

## ఎర్రకోట నుంచి ప్రధాని వరాల జల్లు.. యువత, టెక్నాలజీ, క్రీడలే లక్ష్యంగా కీలక ప్రకటనలు

ఢిల్లీ: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా యువత, విద్య, టెక్నాలజీ, క్రీడలు, పౌర రక్షణ, సెమీకండక్టర్, అణుశక్తి వంటి కీలక రంగాల్లో పలు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రకటించారు. దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఈ నిర్ణయాలు కీలకపాత్ర పోషిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఖరీదైన కోచింగ్ క్లాసుల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని ఈ పథకం తగ్గిస్తుందని ఆయన తెలిపారు. "తమ పిల్లలను కోచింగ్‌కు పంపకపోతే అది తమ కుటుంబ ప్రతిష్టకు భంగమని చాలా మంది తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఈ ఒత్తిడితో ఆర్థిక స్థోమత లేకపోయినా అప్పులు చేసి మరీ పిల్లలను కోచింగ్ సెంటర్లకు పంపిస్తున్నారు. ఈ భారాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని మోదీ వివరించారు. దేశంలో ఉన్న డిజిటల్ మౌలిక సదుపాయాలు, నిపుణులైన ఉపాధ్యాయులను ఉపయోగించుకుని ఈ ఉచిత కోచింగ్ నెట్‌వర్క్‌ను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

క్రీడలు, ఒలింపిక్స్‌పై భారీ లక్ష్యాలు

క్రీడా రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదుగుతోందని, 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మోదీ స్పష్టం చేశారు. అయితే, ఒలింపిక్స్‌లోని అనేక క్రీడాంశాల్లో కనీసం అర్హత కూడా సాధించలేకపోవడం విచారకరమని అన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు దేశవ్యాప్తంగా క్రీడా ప్రతిభ అన్వేషణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. "5 నుంచి 15 ఏళ్లలోపు వయసున్న పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను గుర్తించి, వారికి ప్రపంచస్థాయి శిక్షణ ఇస్తాం. 2036 నాటికి ఒలింపిక్స్‌లోని అత్యధిక ఈవెంట్లలో మన అథ్లెట్లు పాల్గొనేలా చూడటమే మా లక్ష్యం" అని మోదీ తెలిపారు.

### టెక్నాలజీ, వ్యూహాత్మక రంగాల్లో స్వయంసమృద్ధి

మారుతున్న ప్రపంచంలో చిప్స్ (సెమీకండక్టర్లు) ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ప్రధాని, ఈ రంగంలో భారత్‌ను స్వయంసమృద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. "ఇప్పటికే దేశంలో మూడు కీలకమైన సెమీకండక్టర్ ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. రాబోయే 7–8 ఏళ్లలో మరో 5 నుంచి 8 కొత్త ప్లాంట్లు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి" అని ఆయన వెల్లడించారు. దీనితో పాటు కోటి మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణ అందిస్తామని ప్రకటించారు. ఏఐ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించే సత్తా భారత యువతకు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. అణు విద్యుత్ రంగంలోనూ భారత్ భారీ లక్ష్యాలను నిర్దేశించుకుందని మోదీ తెలిపారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాబోయే 6–7 ఏళ్లలో ఐదు కొత్త అణు రియాక్టర్లను అందుబాటులోకి తీసుకువస్తామని, ఫాస్ట్ బ్రీడర్ న్యూక్లియర్ టెక్నాలజీలో భారత్ సాధించిన పురోగతి అణు ఇంధన స్వయంసమృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు.

### పౌర రక్షణ, ఇతర లక్ష్యాలు

ఆధునిక విపత్తులు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పౌర రక్షణ (సివిల్ డిఫెన్స్) వ్యవస్థను బలోపేతం చేస్తామని ప్రధాని తెలిపారు. ఇందుకోసం ఆధునిక శిక్షణతో కూడిన పటిష్ఠమైన వాలంటీర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వీటన్నింటితో పాటు, 2047 నాటికి ఫార్చ్యూన్ 500 కంపెనీల

## 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దాం

అమరావతి: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

"భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విధ్వంసానికి గురైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత పాలకుల అహంకారం, అవినీతి, అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను స్వీకరించాం. గత 26 నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే మా లక్ష్యం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాం" అని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అన్ని అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. గత ప్రభుత్వ అప్పులను రీషెడ్యూల్ చేసి రూ.8,269 కోట్లు ఆదా చేశామని, రాష్ట్ర వృద్ధి రేటును 11.3 శాతానికి పెంచామని వివరించారు. పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపేందుకు 28 కొత్త పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా, వాటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. తద్వారా 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దాల్మియా సిమెంట్, హీరో, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అనేక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయి. 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను నిరూపించాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ఉంటుంది. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం" అని సీఎం పేర్కొన్నారు. 'అన్నదాత సుఖీభవ' కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని, వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. "లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ యూనివర్సిటీకి శ్రీకారం చుడతాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నాం. గత 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టులపై రూ.25 వేల కోట్లు ఖర్చు చేశాం. మరో మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం. 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ఫేజ్–1ను త్వరలో ప్రారంభిస్తున్నాం. వంశధార–నాగావళి అనుసంధానం 73 శాతం పూర్తయింది. వచ్చే ఏడాది పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం" అని హామీ ఇచ్చారు. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని సీఎం వివరించారు. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల రైల్వే పనులు, రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీకగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మిస్తామన్నారు. మహిళా సాధికారతకు 'స్వయం బ్రాండ్', పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నకిలీ మద్యంపై ఉక్కుపాదం వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించామని, ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని స్పష్టం చేశారు. 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ద్వారా గంజాయి, డ్రగ్స్‌ను అణిచివేస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఏపీఎస్పీ, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ విద్యార్థులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి పతకాలను ప్రదానం చేశారు.

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది: బండి సంజయ్

హైదరాబాద్: తెలంగాణలో నిషేధిత భూముల జాబితా (22ఏ) ముసుగులో భారీ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు. ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. జెన్–జీ యువతకు స్థానం కల్పిస్తామనే కాంగ్రెస్ మాటలు నిజమైతే... వెంటనే యువకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని సవాల్ విసిరారు.

## జెన్-జీ శక్తితోనే మార్పు.. అవినీతి, కులాలపై పోరాటమే నిజమైన స్వేచ్ఛ

తమిళనాడు: తమిళనాడు నూతన ముఖ్యమంత్రి విజయ్ తన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో రాజకీయ ప్రత్యర్థులకు బలమైన హెచ్చరికలు జారీ చేయడంతో పాటు యువత, సామాజిక మార్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చెన్నైలోని చారిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించిన ఆయన, రాష్ట్రంలో అవినీతిని అంతమొందించడం కూడా ఒక రెండో స్వాతంత్ర్య పోరాటం లాంటిదేనని స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో జెన్–జీ, యువతదే కీలక పాత్ర అని పేర్కొన్న విజయ్... కులం, మతం పేరుతో ప్రజలను విభజించే సంకెళ్లను తెంచినప్పుడే దేశంలో నిజమైన స్వేచ్ఛ సాధ్యమవుతుందని అన్నారు. తమిళనాడు హక్కులు, భాషా విధానం, ఆర్థిక వాటా విషయంలో తమ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని... కేంద్ర ప్రభుత్వంతో పరిపాలనాపరమైన సహకారం ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ చర్యలనైనా తీవ్రంగా నిరోధిస్తామని హెచ్చరించారు. ఇదే వేదికపై స్వాతంత్ర్య సమరయోధుల సంక్షేమం కోసం పలు కీలక ప్రకటనలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే పింఛనును రూ. 23 వేలకు పెంచుతున్నట్టు ప్రకటించారు. అలాగే వీరపాండ్య కట్టబొమ్మన్, వి.ఓ. చిదంబరం పిళ్లై వంటి వీరుల వారసులకు ప్రత్యేక నిధులను ప్రకటిస్తూ, రాబోయే రోజుల్లో సుపరిపాలనతో తమిళనాడును సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తామని తెలిపారు.

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి: బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే, మరో తరం దానిని కాపాడిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' సంకల్పంలో ఏపీ కూడా తనదైన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు పవన్ కల్యాణ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నక్సలిజం అంతమైంది.. కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు: మోదీ



ఢిల్లీ: దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని 'దిమాగీ నక్సల్స్'గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని ప్రధాని చెప్పారు. దశాబ్దాలుగా దేశాన్ని వేధించిన ఈ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని అన్నారు. అయితే సాయుధ నక్సల్స్ అంతమైనా వారి భావజాలం పూర్తిగా అంతం కాలేదని పేర్కొన్నారు. మావోయిస్టు ఆలోచనా విధానం ఉన్న కొందరు సంస్థలు, వ్యవస్థల్లోకి చొరబడి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజే దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలని నిర్ణయించుకున్నామని మోదీ తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు నక్సలిజం దేశంలోని అనేక ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. యువత, కుటుంబాలు, భద్రతా బలగాలు ఈ హింసతో తీవ్రంగా నష్టపోయాయని చెప్పారు. తుపాకీ భయంతో ప్రజలను బందీలుగా మార్చిన పరిస్థితులు ఉండేవని, రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరిచేందుకు మావోయిస్టులు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రస్తుతం నక్సలిజం చివరి దశలో ఉందని, పూర్తిగా నిర్మూలించే దిశగా వేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. సాయుధ నక్సలిజంపై పోరాటంతోనే తమ పని పూర్తికాదని మోదీ స్పష్టం చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు హింస, అరాచకాన్ని ప్రోత్సహించేందుకు వివిధ మార్గాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించే ఇలాంటి వారిని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా నక్సలిజం నిర్మూలనను ప్రశంసించారు. దశాబ్దాలుగా దేశానికి తీవ్ర సవాలుగా ఉన్న నక్సలిజాన్ని అంతం చేయడం గొప్ప విజయమని అన్నారు. గతంలో నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని పేర్కొన్నారు. బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుగ వంటి కార్యక్రమాల్లో స్థానిక ప్రజల భాగస్వామ్యం పెరగడం మార్పునకు నిదర్శనమని తెలిపారు.

## ఏడాదిలో 87 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు, రూ.3,095 కోట్ల వ్యయం

మొదటి పేజీ తరువాయి

ఈ పథకం ద్వారా రాష్ట్రంలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని ప్రభుత్వం వెల్లడించింది. పథకం తొలి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు (ఆగస్టు 15) ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, లబ్ధిదారులైన మహిళలతో ముచ్చటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ఆర్టీసీ బస్సు ఎక్కి, అందులో ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడారు. పథకం అమలు తీరుపై వారి నుంచి నేరుగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి కుటుంబాలు, జీవనోపాధి, ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలలో భాగంగా 2025 ఆగస్టు 15న ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ప్రయాణ సమయంలో ఏపీకి చెందినవారని ధ్రువీకరించే గుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఎంత దూరమైనా, ఎన్నిసార్లైనా ప్రయాణించేందుకు ఎలాంటి పరిమితి లేదు. ప్రధాన పండుగల సమయంలో దేవాలయాలకు నడిపే ప్రత్యేక బస్సులకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపజేశారు.

### గణనీయంగా పెరిగిన ప్రయాణికులు

ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 87 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. పథకానికి ముందు రోజుకు సగటున 9.47 లక్షలుగా ఉన్న మహిళా ప్రయాణికుల సంఖ్య, ఇప్పుడు 24 లక్షలకు చేరింది. దీంతో ఆర్టీసీ మొత్తం ప్రయాణికుల్లో మహిళల వాటా 40 శాతం నుంచి 62 శాతానికి పెరిగింది. ఈ పథకం వర్తించే బస్సుల్లో ఆక్యుపెన్సీ రేటు 93 శాతానికి చేరుకోవడం విశేషం. ఏపీఎస్‌ఆర్టీసీకి చెందిన 9,978 బస్సుల్లో దాదాపు 7,631 బస్సుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది.

### భారీగా ప్రభుత్వ వ్యయం, పెరిగిన ఆదరణ

ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం రోజుకు రూ.8.53 కోట్ల సబ్సిడీని భరిస్తున్నట్లు తెలిపింది. మొదటి ఏడాదిలో మొత్తం ఖర్చు రూ.3,095 కోట్లుగా నమోదైంది. 2026–27 బడ్జెట్‌లో కూడా ఈ పథకం కొనసాగింపు కోసం రూ.1,420 కోట్లు కేటాయించారు. ఈ పథకం వల్ల మహిళలకు రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపారం వంటి అవసరాలకు సులువుగా ప్రయాణించే అవకాశం కలిగిందని ప్రభుత్వం పేర్కొంది. ఒక్కో లబ్ధిదారు కుటుంబానికి నెలకు సుమారు రూ.1,000 ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేశారు. ఈ పథకం వచ్చాక కొన్ని రూట్లలో ప్రైవేట్ వాహనాలు, షేర్ ఆటోల వాడకం తగ్గి ప్రభుత్వ రవాణాకు ఆదరణ పెరిగింది. అయితే, మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడంతో ఆర్టీసీపై అదనపు భారం పడుతోంది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా అదనపు బస్సుల అవసరాన్ని అంచనా వేస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గతంలో వెల్లడించారు. తెలంగాణలో 'మహాలక్ష్మి', కర్ణాటకలో 'శక్తి' పేరుతో ఇలాంటి పథకాలే అమలవుతున్నాయి. మహిళల అభివృద్ధి, వారి రవాణా ఖర్చులను తగ్గించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# త్యాగధనుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నందిగామ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూనేడు మనం స్వేచ్ఛగా జీవిస్తూ, స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామంటే దాని వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం, కష్టఫలం ఉందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను, ప్రాణాలను సైతం అర్పించిన మహానుభావుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎప్పటికీ మరువకూడదని, వారి సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తి, దేశభక్తి భావాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ భారతదేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూవారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవ చేయడమే నిజమైన దేశభక్తికి నిదర్శనమని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోవరాజు,అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

నందిగామ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:: దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నందిగామ పట్టణం రైతుపేటలోని తెలుగుదేశం పార్టీ





కార్యాలయం ముందు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తూ స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామంటే, దాని వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం, కష్టఫలం దాగి ఉందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను, ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుల సేవలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి అందించే నిజమైన నివాళి అని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. దేశం పట్ల గౌరవం, జాతీయ జెండా పట్ల అభిమానం, ప్రజాసేవ పట్ల అంకితభావంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం సమర్పించారు.

# వైసీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:దేశం కోసం పోరాడిన యోధులు - దేశాన్ని పరిపాలించిన గొప్ప నాయకులను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి అనే మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్రావు అన్నారు శనివారం స్వతంత్ర దినోత్సవ సందర్భంగా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో



జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూఇటీవల జెన్ -జీ యువత చేసిన ఉద్యమం దేశంలో వచ్చిన మార్పుకు సంకేతంయువత ఆలోచన మారితేనే.దేశ ప్రగతి మారుతుంది.ప్రజల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి.ఎవరైనా సరే తప్పును ప్రశ్నించకపోతే -అది దేశ ప్రగతికే కాదు.. అంతిమంగా ప్రజలకే నష్టం భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం లాగా.ప్రజలంతా ఉమ్మడిగా కలిసిమెలిసి ఉండాలి... కుల,మత, వర్గ, వర్ణ విభేదాలు లేకుండాకలిసి ఉమ్మడిగా ముందుకు సాగితేనే అందరికీ మంచిజరుగుతుందిపక్కవాళ్లకు సమస్య వచ్చినప్పుడు మనకెందుకులే అనే భావనను విడనాడాలిదేశంలో నీట్ పేపర్ లీకేజ్ అయితే.పోరాటం చేసిన లక్షలాదిమంది అభ్యర్థులు కాదు... కానీ తప్పు జరిగిందని భావన కలిగినప్పుడు - ఎవరైనాప్రశ్నించొచ్చుబాధితులే కాదు - ప్రజలు - యువత కూడా స్పందించి -- కేంద్ర ప్రభుత్వాన్ని ఎదుర్కొని -- పోరాటం చేసి - దేశ విద్యా శాఖ మంత్రిత్వ రాజీనామా చేయించడం సామాన్యమైన విషయం కాదని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్డీవో జి. అనిల్ కుమార్‌కు ప్రశంసా పత్రం



నందిగామ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్: 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ జిల్లా స్థాయి వేడుకల్లో నందిగామ ఆర్డీవో జి. అనిల్ కుమార్ విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ఆర్డీవో అనిల్ కుమార్ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను అభినందించారు.జిల్లాస్థాయి వేడుకల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పీ4 కార్యక్రమం మార్గదర్శకులు తదితర 275 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. నందిగామ ఆర్డీవోగా విధి నిర్వహణలో ప్రతిభకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల అనిల్ కుమార్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

# కేతనకొండ లోని సైనిక్ స్కూల్ అభివృద్ధికి రూ.25 లక్షల విరాళం

## - ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

## ఆర్చరీ అకాడమీకి మరో రూ.5 లక్షలు.

## కేతనకొండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్ :- దేశభక్తి, క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో సైనిక్ స్కూల్స్‌ది కీలక పాత్ర అని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. విద్యా రంగం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్న ఆయన, ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ గుర్తింపు పొందిన విద్యాభారతి ఆంధ్రప్రదేశ్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేతాజీ సైనిక్ స్కూల్ అభివృద్ధికి రూ. 25 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అలాగే విల్లువిద్యను ప్రోత్సహించడానికి చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీకి రూ. 5లక్షలు ప్రకటించారు. ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ లోని నేతాజీ సైనిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. సైనిక శిక్షణతో దేశసేవకు సిద్ధం కావాలి. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సైనిక్ స్కూల్స్ ద్వారా విద్యతో పాటు శారీరక, మానసిక సామర్థ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తులో దేశ రక్షణ వ్యవస్థలో భాగస్వాములు కావడానికి విద్యార్థులకు మంచి అవకాశం లభిస్తుందని చెప్పారు. దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో విద్యార్థులు కష్టపడి చదువుకోవడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దేశం కోసం సేవ చేయాలనే స్ఫూర్తిని చిన్ననాటి నుంచే పెంచుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని సైనిక్ స్కూల్స్ ఏర్పాటు కావాలి. రాష్ట్రంలో మరిన్ని సైనిక్ స్కూల్స్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యతో పాటు సైనిక శిక్షణ అందుబాటులోకి వస్తే ఎంతోమంది యువత దేశ రక్షణ రంగంలోకి అడుగుపెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. కేతనకొండలోని నేతాజీ సైనిక్ స్కూల్ మరింత అభివృద్ధి చెందేందుకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొంటూ రూ. 25 లక్షల విరాళాన్ని ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, విద్యా సంస్థల అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందించడంలో తాను ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. విజన్ 2047 లక్ష్యాలను సాధించాలి. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన విజన్--2047కు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన ఆంధ్రప్రదేశ్ ను అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. సైనిక్ స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు రూ. 25 లక్షల విరాళం ప్రకటించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్ :- ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కొండపల్లి బీ కాలనీ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి డేవిడ్ రాజ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాలన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే నిజమైన స్వాతంత్ర్యం అని, ఆ దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హఫీజ్ ఖాద్రీ, ఏవో బాషా, కోశాధికారి రాంబాబు, సహాయ కార్యదర్శి రహీం, క్రాంతి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మోజెస్ కు వెస్లీకు ప్రశంస పత్రం



విజయవాడ , ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:: 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ జిల్లా స్థాయి వేడుకల్లో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మోజేష్ వెస్లీ విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా మోసెస్ వెస్లీ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను అభినందించారు.జిల్లాస్థాయి వేడుకల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పీ4 కార్యక్రమం మార్గదర్శకులు తదితర 275 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.పశుసంవర్ధక శాఖ విధి నిర్వహణలో ప్రతిభకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల మోజెస్ వెస్లీ కు పలువురు అభినందనలు తెలిపారు.

# జనసేన కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







నందిగామ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆ పార్టీ నేతలు కామిశెట్టి వెంకటేశ్వరరావు పోలిశెట్టి వరుణ్ విద్యార్థిని విద్యార్థుల చేత ఎగురవేశారు. 30 లక్షల మంది భారతీయులు స్వాతంత్రం కోసం పోరాడి వారి ప్రాణాలను పణంగా పెట్టి భావి భారతానికి తీసుకువచ్చారని ఈ పోరాటంలో ప్రజాతి హిందూపూర్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ బిస్మిల్ రాంప్రసాద్ సుఖదేవ్ రాజ్గురు, మహాత్మా గాంధీ చంద్రశేఖర్ ఆజాద్ వంటి వారు ధీరోదాత్తమైన పోరాటాన్ని గావించారని అటువంటి చిరస్మరణీయమైన పోరాటాలను భారతీయులు ఎల్లవేళలా గుర్తుంచుకొని బాధ్యతగా మసలుకోవాలని భావి భారత పౌరులు దేశానికి పేరు తీసుకురావాలని పార్టీ తాటి నరేంద్ర కుమార్ ఉద్ఘాటించారు.అనంతరం హాజరైన వారందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తాటి నరేంద్ర కుమార్, తేప్పాలి కోటేశ్వరరావు, పాములపాటి రాజేష్, షేక్ అజారుద్దీన్, షేక్ రఫీ, సిద్ధి వినాయక రవీంద్ర, సింగంశెట్టి పవన్, నరసింహస్వామి, శివరావు, శిరీష్ కుమార్, జక్క నరేష్, బిజెపి నాయకులు బోనం రామిరెడ్డి మరియు తదితరులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రంధాలయ చైర్మన్ ఎం. ఎస్. బేగ్



విజయవాడ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:విజయవాడ బందర్ రోడ్డులోని ఠాగూర్ మెమోరియల్ గ్రంథాలయంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్



గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి, జాతీయ సమైక్యత, అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యం. వారి త్యాగాలకు నిజమైన నివాళి అర్పించాలంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించాలి. అందుకే 'అనే నేను...' అనే సంకల్పంతో, దేశం నాకు ఏం చేసిందని కాకుండా... దేశానికి నేను ఏం చేయగలనని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.మన చేతిలో జాతీయ జెండా ఉండాలి... మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలి. 2047 నాటికి వికసిత్ భారత్ -- స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు... వికాసం నుంచి వైభవం వైపు ముందుకు సాగాలి.ఈ మహత్తర సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని అన్నారు.

# కూటమి పాలనలో ప్రగతి పరుగులు.. చంద్రబాబు విజన్‌తో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్

## మాజీ మంత్రి దేవినేని ఉమా



విజయవాడ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:,: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గొల్లపూడిలోని పార్టీ కార్యాలయంపై జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. జాతీయ జెండా కేవలం మూడు రంగుల కలయిక కాదని.. కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, దేశభక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా రాయపూడిలోని పరేడ్ మైదానంలో ఘనంగా జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ జెండా ఆవిష్కరించారని, స్వర్ణాంధ్ర-2047 థీమ్?తో కూటమి ప్రభుత్వం వేడుకలు నిర్వహిస్తుందని తెలిపారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికీ చేర్చే గొప్ప కార్యక్రమమని, ప్రతి కుటుంబం జాతీయ జెండాను ఎగురవేసి దేశం పట్ల తమ గౌరవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. దేశ సమైక్యతను కాపాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ.. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అని దేవినేని ఉమ అన్నారు.

# ఆదర్శ విద్యానికేతన్ స్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్ :- కొండపల్లి లోని ఆదర్శ విద్యానికేతన్ స్కూలు ఆవరణలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశ నాయకుల, స్వతంత్ర సమరయోధుల వస్త్ర ధారణ లో అలరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ మహమ్మద్ హాబీబుల్లా, ప్రిన్సిపాల్ సాధిఖ్, రిటైర్డ్ అధికారులు బెనర్జీ, రాంబాబు, న్యాయవాది రహమాన్ పాల్గొని ప్రశశీగించారు. అనంతరం పిల్లలకు మిఠాయి లు పంచినారు.

# ఘనంగా అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కంచికచర్ల ఆగస్టు 15 తెలుగు నేషనల్ న్యూస్ అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల లో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని శనివారం ఘనం గా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె. రామ మోహన రావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరం లో ఎందరో మహనీయులు అసువులు బాసారని, వారి ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్రం కోసం పోరాడారని గుర్తు చేసారు. విద్యార్థులు కూడా తమ వంతు బాధ్యతగా,సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిచుకొని తద్వారా నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని, దేశ పురోగతి లో ఇంజనీరింగ్ విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండా ఎగురవేశారు.విద్యార్థులు జాతికి అంకితమైన మహానీయులను ఆదర్శం గా తీసుకోవాలని, యువ ఇంజనీర్లుగా దేశాభివృద్ధి కి కృషి చేయాలనీ,స్టార్ట్ అప్ కంపెనీలు స్థాపించాలని ఆశించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాడ వాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది



కంచికచర్ల ఆగస్టు 15 తెలుగు నేషనల్ న్యూస్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, మండలంలోని గ్రామాల్లో శనివారం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.నందిగామ రూరల్ సర్కిల్ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై విశ్వనాథ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల రెవెన్యూ,ఎంపీడీవో,సబ్ ట్రెజరీ, గ్రంథాలయం,ఎంఈఓ,వెలుగు, గ్రామపంచాయతీ,తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు మువ్వన్నెల జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

# అమర వీరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం




కంచికచర్ల ఆగస్టు 15 తెలుగు నేషనల్ న్యూస్ ఎందరో అమర వీరుల త్యాగఫలమే స్వాతంత్ర్య సిద్ధికి ప్రతీకనీ మాజీ ఏఎంసీ చైర్మన్ కాలవ పెదబాబు అన్నారు. మండల కేంద్రమైన కంచికచర్ల నెహ్రూ సెంటర్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యానికి ఎందరో స్వాతంత్ర సమరయోధులు అసువులు భాశారన్నారు. స్వాతంత్ర శుద్ధికి పాటుపడిన త్యాగమూర్తుల అడుగుజాడల్లో మనమందరం నడవాలని, వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఆనందచాలతో జరుపుకోవాలని ఆశాభవం వ్యక్తం చేశారు.ముందుగా భారత దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వందేమాతరం గీతాలాపన తో ప్రారంభించి జాతీయ జెండా ఆవిష్కరించి జనగణమన అధినాయక జయహే తో ముగించారు. స్థానికులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వేమా సురేష్ బాబు,మాజీ ఏఎంసీ చైర్మన్ ఆవుల రమేష్ బాబు,నంబూరు పెదబాబు, పుల్లగూర బాబు,పొన్నపోల శ్రీను, దేవి రెడ్డి శ్రీను 324 స్థానికులు పాల్గొన్నారు.

# కామన్ నీడ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ

ఘనంగా కొండపల్లి ఎంపీపీ (వి వి ఎం) స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




కొండపల్లి లోని ఎంపీపీ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. స్వతంత్ర దినోత్సవ సందర్భంగాకామన్ నీడ్స్ వెల్ఫేర్ సొసైటి వారు విద్యార్ధిని విద్యార్దునులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిలు స్టేషనరి సామానులతో పాటు బిస్కెట్స్, స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కామన్ నీడ్స్ వెల్ఫేర్ సొసైటి చైర్మన్, ప్రెసిడెంట్ టి వి చలపతిరావు. దుర్గాభవాని, బాలాజీ, ప్రసాదు మరియు స్కూల్ హెడ్మాస్టర్ చంద్ర ఫాస్ట్ కెజియా, పావణి, సునీత, స్వాతి, దొడ్డాకుల వెంకటేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు .

# దేశం కోసం, ధర్మం కోసం ప్రాణాలు త్యాగం చేయడానికి సిద్ధం

కొండపల్లి షాబుఖారి దర్గాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 తెలుగు నేషనల్ న్యూస్ :- ?కొండపల్లి : ఈ దేశం కోసం, ధర్మం కోసం ప్రాణాలను త్యాగం చేయడానికి గతంలోనూ వెనకాడలేదు, ఇప్పుడు వెనకాడము, రాబోయే రోజుల్లోనూ సిద్ధంగా ఉంటాం” అని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూఖ్ షుబ్లీ స్పష్టం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లి లోని చారిత్రాత్మక హజరత్ సయ్యద్ షాబుకారీ దర్గా ఆవరణలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ ‘దేశం కోసం -- ధర్మం కోసం’ అనే ముఖ్య లక్ష్యంతో సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 65 నియోజకవర్గాల్లో లక్ష ఇళ్లకు జాతీయ జెండాలను పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మైలవరం నియోజకవర్గ పరిధిలోనే 5 వేల ఇళ్లకు జెండాలను అందజేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో మత పండితులు, పూర్వీకులు ఇచ్చిన పిలుపు మేరకు వేలాది మంది ముస్లింలు ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. ఆ త్యాగాల బాటలోనే నేటి తరం కూడా దేశ రక్షణకు, సమగ్రతకు కట్టుబడి ఉందన్నారు. భారతీయ ముస్లింగా ఈ దేశంపై ఏ చిన్న ఆపద వచ్చినా ముందు వరుసలో నిలిచి పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అనంతరం ?సూఫీ మత గురువు అల్తాఫ్ రజా మాట్లాడుతూ 450 సంవత్సరాల చరిత్ర కలిగిన బుకారీ దర్గా ఆవరణలో ‘ఘర్ ఘర్ తిరంగా’ కాన్సెప్ట్‌తో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులు, పెద్దలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనారిటీ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరోసారి దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

## సైనిక్ స్కూల్ అభివృద్ధికి రూ.25 లక్షల విరాళం.

## ఆర్చరీ అకాడమీకి మరో రూ.5 లక్షలు.

## కేతనకొండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.




మైలవరం ఆగస్టు 15 తెలుగు నేషనల్ న్యూస్: దేశభక్తి, క్రమశిక్షణతో కూడిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో సైనిక్ స్కూల్స్‌ది కీలక పాత్ర అని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. విద్యా రంగం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్న ఆయన, ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ గుర్తింపు పొందిన విద్యాభారతి ఆంధ్రప్రదేశ్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేతాజీ సైనిక్ స్కూల్ అభివృద్ధికి రూ.25 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అలాగే విల్లువిద్యను ప్రోత్సహించడానికి చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీకి రూ.5లక్షలు ప్రకటించారు. ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలోని నేతాజీ సైనిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

సైనిక శిక్షణతో దేశసేవకు సిద్ధం కావాలి.

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సైనిక్ స్కూల్స్ ద్వారా విద్యతో పాటు శారీరక, మానసిక సామర్థ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తులో దేశ రక్షణ వ్యవస్థలో భాగస్వాములు కావడానికి విద్యార్థులకు మంచి అవకాశం లభిస్తుందని చెప్పారు. దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో విద్యార్థులు కష్టపడి చదువుకోవడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దేశం కోసం సేవ చేయాలనే స్ఫూర్తిని చిన్ననాటి నుంచే పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

మరిన్ని సైనిక్ స్కూల్స్ ఏర్పాటు కావాలి.

రాష్ట్రంలో మరిన్ని సైనిక్ స్కూల్స్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యతో పాటు సైనిక శిక్షణ అందుబాటులోకి వస్తే ఎంతోమంది యువత దేశ రక్షణ రంగంలోకి అడుగుపెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. కేతనకొండలోని నేతాజీ సైనిక్ స్కూల్ మరింత అభివృద్ధి చెందేందుకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొంటూ రూ.25 లక్షల విరాళాన్ని ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, విద్యా సంస్థల అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందించడంలో తాను ఎప్పుడూ ముందుంటానని చెప్పారు.

విజన్ 2047 లక్ష్యాలను సాధించాలి.

స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన విజన్--2047కు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన ఆంధ్రప్రదేశ్‌ను అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. సైనిక్ స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు రూ.25 లక్షల విరాళం ప్రకటించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# డా. ఎం. ఇమ్రాన్ అలీ ఖాన్‌కు ఉత్తమ సేవా పురస్కారం



పుట్టపర్తి, (తెలుగు నేషనల్ న్యూస్) : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పండుగను గౌరవప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల దేశభక్తి ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎస్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు అత్యంత క్రమశిక్షణతో, విజయవంతంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, సామాజిక సేవలో విశేష కృషి చేసిన ప్రముఖులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఘనంగా సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్పిఎస్) రాష్ట్ర కార్యదర్శి డా. ఎం. ఇమ్రాన్ అలీ ఖాన్‌కు “ఉత్తమ సేవా పురస్కారం” ప్రదానం చేయడం విశేషంగా నిలిచింది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని స్వీకరించిన డా. ఇమ్రాన్ అలీ ఖాన్‌కు సభికులు ఘనంగా అభినందనలు తెలిపారు. సమాజంలో పరమత సహనం, సోదరభావం, అన్యమత పరస్పర గౌరవం, మతాల మధ్య ఐక్యత, సామరస్య వాతావరణాన్ని పెంపొందించేందుకు ఆయన ఎన్నో సంవత్సరాలుగా చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. మైనారిటీ హక్కుల పరిరక్షణతో పాటు అన్ని వర్గాల ప్రజల మధ్య సామాజిక సామరస్యాన్ని నెలకొల్పే దిశగా ఆయన చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, శాంతి సందేశాలు విశేష గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం డా. ఎం. ఇమ్రాన్ అలీ ఖాన్ మాట్లాడుతూ, ఈ పురస్కారం తన వ్యక్తిగత విజయంగా కాకుండా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితికి చెందిన ప్రతి నాయకుడు, కార్యకర్త, సభ్యుని కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంస్థ బలోపేతం అవుతూ ప్రస్తుతం 65 అసెంబ్లీ నియోజకవర్గాలలో కమిటీలను ఏర్పాటు చేసిందని, దాదాపు 45 వేల మంది సభ్యులతో ప్రజా సమస్యల పరిష్కారం, మైనారిటీల సంక్షేమం, సామాజిక న్యాయం, విద్యా ప్రోత్సాహం, యువత అభివృద్ధి, మానవ హక్కుల పరిరక్షణ వంటి అనేక రంగాలలో సేవలందిస్తోందని వివరించారు. మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, హక్కుల పరిరక్షణకు కృషి చేయడం, సామాజిక సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేయడం వంటి కార్యక్రమాలను సంస్థ నిరంతరం నిర్వహిస్తోందన్నారు. అదే సమయంలో కేవలం మైనారిటీల అభివృద్ధికే పరిమితం కాకుండా అన్ని మతాల ప్రజల మధ్య పరస్పర గౌరవం, ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. “మతాలను పక్కనపెట్టి మనమంతా భారతీయులమే” అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెబుతూ జాతీయ సమైక్యతను బలోపేతం చేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మతం, కులం, ప్రాంతం అనే భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడు దేశాభివృద్ధికి తనవంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవ, మానవతా విలువల పరిరక్షణ, జాతీయ సమైక్యత, పరమత సహనం, సామాజిక న్యాయం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనకు ప్రోత్సాహం అందించిన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి నాశ్యం మహమ్మద్ ఫరూక్‌కు, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ఫారూఖ్ షుబ్లీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలలో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ వారి సహకారంతోనే సంస్థ రాష్ట్రవ్యాప్తంగా విశ్వసనీయతను సంపాదించిందన్నారు. ఈ పురస్కారం సంస్థకు మరింత ప్రేరణనిస్తూ సమాజ సేవలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవ, జాతీయ సమైక్యత కోసం మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సమాజానికి విశిష్ట సేవలందించిన వ్యక్తులను ప్రభుత్వం సత్కరించడం ద్వారా సేవా భావాన్ని ప్రోత్సహించడమే కాకుండా యువతకు స్ఫూర్తినిచ్చే సందేశాన్ని అందించిందని పలువురు అభిప్రాయపడ్డారు. డా. ఎం. ఇమ్రాన్ అలీ ఖాన్‌కు లభించిన ఈ ఉత్తమ సేవా పురస్కారం శ్రీ సత్య సాయి జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవా రంగంలో పనిచేస్తున్న సంస్థలు, సేవాభావం కలిగిన కార్యకర్తలకు ఒక గొప్ప గుర్తింపుగా నిలిచిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఇబ్రహీంపట్నం సిఐ సుబ్రహ్మణ్యం కు ఉత్తమ సేవా పథకం



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్ :- ఇబ్రహీంపట్నం సిఐ సుబ్రహ్మణ్యం కు ఉత్తమ సేవా పథకం లభించింది. స్వతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎన్ రాజశేఖర్ సమక్షంలో ఇబ్రహీంపట్నం సిఐ ఏ సుబ్రమణ్యం ఉత్తమ సేవా పథకం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు

# ఏకత్వా పాఠశాలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



విజయవాడ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా అంతర్జాతీయ పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్ తెలిపారు. అనంతరం పాఠశాల అకాడమిక్ కోర్డినేటర్ అమరనేని సింధూర ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా సింధూర మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా మనం ఈరోజు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని , మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులందరు దేశ పురోభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేసారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ అమరనేని మనోజ్, ఫిసికల్ డైరెక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఏటూరు గ్రామంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నందిగామ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్: చందర్లపాడు మండలం ఏటూరు గ్రామంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనగ నిర్వహించారు. వేడుకలలో భాగంగా గ్రామంలో 1948 సంవత్సరం లో స్థాపించిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి మరమ్మత్తులు చేసి శనివారం నాడు మహాత్మా గాంధీ విగ్రహా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ టిడిపి నాయకులు ఉన్నం నరసింహారావు, అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉన్నం నరసింహారావు మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. జాతీయ జెండా కేవలం మూడు రంగుల కలయిక కాదని.. కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, దేశభక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా రాయపూడిలోని పరేడ్ మైదానంలో ఘనంగా జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ జెండా ఆవిష్కరించారని, స్వర్ణాంధ్ర-2047 థీమ్?తో కూటమి ప్రభుత్వం వేడుకలు నిర్వహిస్తుందని తెలిపారు. ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమం దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికీ చేర్చే గొప్ప కార్యక్రమమని, ప్రతి కుటుంబం జాతీయ జెండాను ఎగురవేసి దేశం పట్ల తమ గౌరవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. దేశ సమైక్యతను కాపాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ.. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అని ఉన్నం నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డు గ్రహీత ఈ వి రమణబాబు



అమరావతి, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్: 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గిద్దలూరు కమిషనర్ రమణ బాబుకు ఉత్తమ కమిషనర్ గా ప్రశంస పత్రం అందుకున్నారు. గతంలో నందిగామ, నేడు గిద్దలూరు మున్సిపాలిటీకి అభివృద్ధిలో రమణ బాబు కృషి ఉందని స్థానికులు విశ్వసిస్తుంటారు. ప్రాంతం ఏదైనా, ప్రదేశం ఏదైనా, జిల్లా ఏదైనా అవార్డులను కొల్లగొట్టడమే మరొకసారి వరించిన ఉత్తమ సేవా పురస్కారం అవార్డు గ్రహీత ఈ.వి.రమణ బాబుకి మన గిద్దలూరు పుర ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారుఆయన పనితనం అభినందనీయం ఆయన ఆలోచన ఆదర్శప్రాయం ఆయన నిర్ణయం అంకిత భావం అంతటి ప్రతిభావంతుడు మన కమిషనర్ రమణ బాబు మీ కఠిన శ్రమకు తగిన ప్రతిఫలం మీ అంకిత భావం అందరికీ స్ఫూర్తిదాయకం ఈ పురస్కారం మీ ప్రతిభకు సరికొత్త అలంకరణ మీ విజయం మా అందరికీ గర్వకారణం భవిష్యత్తులో మీరు మరిన్ని శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకుంటూ 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగాఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డు గ్రహీత ఈ వి. రమణ బాబుకి పలువురు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన పోరుగండి నరసింహారావు



నందిగామ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్:బిజెపి నియోజకవర్గ కార్యాలయం వద్ద 80వ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు జెండా ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 80 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలు దేశమంతా ఘనంగా నిర్వహిస్తున్నారని మోడీ నేతృత్వంలో దేశం ముందుకు దూసుకెళ్తుందని ఆయన తెలియజేశారు ఎర్రకోట మీద నుంచి ఈ రోజున మోడీ రకరకాల అయినటువంటి దేశాభివృద్ధి కార్యక్రమాలకు పిలుపు ఇచ్చారని దాన్లో భాగంగా దేశవ్యాప్తంగా ఎనర్జీ కోసం అని చెప్పేసి అను విద్యుత్ ప్లాంట్లు అలానే సౌర పలకలు లాంటి ఎన్నో వేష అభివృద్ధికి ఉపయోగపడతాయని అంతేకాకుండా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే అంశంలో తమ ప్రభుత్వం ముందుంటుంది అని చెప్పి తెలియజేశారని ఆయన తెలియజేశారు.నందిగామ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఇచ్చి నందిగామ నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ ,పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి , తుటారి కృష్ణ ,నందిగామ మండల రూరల్ అధ్యక్షులు గంటా వెంకట్రావు ,బీఎల్ఏ వన్ పోసాని గురునాథం కిసాన్ మోర్చా నాయకులు రావూరి రమేష్ రామాచారి ,తొర్లికొండ సీతారామయ్య ,కొత్త సాంబశివరావు సుభాని రాఘవ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమాచార సేవలో ప్రతిభకు పురస్కారం...

మంత్రి నారా లోకేశ్ చేతులుమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న డివిజనల్ పి ఆర్ ఓ కె.రవి



విజయవాడ, ఆగస్టు15, తెలుగు నేషనల్ న్యూస్:80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావం, సమర్థతతో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, విశ్రాంత అధికారికి ప్రశంసా పత్రాలు లభించాయి. విజయవాడలో శనివారం మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ చేతులు మీదుగా డివిజనల్ పీఆర్వో కె.రవి, అసిస్టెంట్ ఇంజనీర్ కె.ధనుంజయ రాజు, ఏవీఎస్ (రిటైర్డ్) వి.వి.ప్రసాద్‌లకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రముఖుల పర్యటనలతో పాటు వివిధ కార్యక్రమాలకు సంబంధించి పత్రికా ప్రకటనల రూపకల్పన, ప్రభుత్వ కార్యక్రమాలు-- అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని మీడియాకు సమర్థవంతంగా చేరవేయడంలో ఉత్తమ పనితీరు కనబరిచిన డివిజనల్ పీఆర్వో కె.రవికి ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్న కె.ధనుంజయ రాజుకు, మీడియా కోఆర్డినేషన్‌లో ఉత్తమ సేవలు అందించిన వి.వి. ప్రసాద్‌కు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న అధికారులు మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలతో సత్కరించడం మరింత బాధ్యతతో పనిచేసేందుకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని మరింత సమర్థవంతంగా చేరవేసేందుకు అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.



## గుడిమెట్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నగదు బహుమతులు అందజేసిన యలమంచిలి వెంకట సురేష్



నందిగామ, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్: చందర్లపాడు మండలం గుడిమెట్ల జడ్పీ హైస్కూల్ నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అతిథిగా పాల్గొన్న యలమంచిలి వెంకట సురేష్ 2025/26 పదవ తరగతిలో స్కూల్ నందు ఫస్ట్ ,సెకండ్ వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతి మరియు వారి తండ్రి కీ. శే యలమంచిలి కృష్ణమూర్తి జ్ఞపకార్థం జ్ఞపికని ప్రధానం చేసారు, ఈ సందర్భంగా యలమంచిలి వెంకట సురేష్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకట సురేష్ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. జాతీయ జెండా కేవలం మూడు రంగుల కలయిక కాదని.. కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, దేశభక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా రాయపూడిలోని పరేడ్ మైదానంలో ఘనంగా జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ జెండా ఆవిష్కరించారని, స్వర్ణాంధ్ర-2047 థీమ్?తో కూటమి ప్రభుత్వం వేడుకలు నిర్వహిస్తుందని తెలిపారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికీ చేర్చే గొప్ప కార్యక్రమమని, ప్రతి కుటుంబం జాతీయ జెండాను ఎగురవేసి దేశం పట్ల తమ గౌరవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. దేశ సమైక్యతను కాపాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ.. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ అపోలో విద్యాసంస్థలలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నందిగామ, ఆగస్టు 25, తెలుగు నేషనల్ న్యూస్:కాకతీయ అపోలో విద్యాసంస్థల ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా మరియు ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024 సాహిత్య పురస్కార గ్రహీత (పరిశోధన గ్రంథం: 'కాకతీయుల శాసనాలలో ఛందో వైవిధ్యం') లగడపాటి సంగయ్య ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా లగడపాటి సంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు సానబెట్టిన వజ్రాల్లా క్రమశిక్షణతో రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

ముఖ్యఅతిథి ప్రసంగ ముఖ్యాంశాలు:

మాతృభాషా పరిరక్షణ: ఇంగ్లీష్ చదువులతోనే ఉద్యోగాలు వస్తాయనే అపోహ వీడాలని, ఆంగ్ల విద్యతో పాటు మన మాతృభాష అయిన తెలుగును కాపాడాలన్నారు. చిన్న తప్పులను మొదట్లోనే సరిదిద్దకపోతే చెదపురుగు భవనాన్ని కూల్చినట్లు జీవితాలను నాశనం చేస్తుందన్నారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా సంస్కారం, నైతిక విలువలు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.



మహనీయుల ఆదర్శం: అబ్దుల్ కలాం, మహాత్మా గాంధీ, వల్లభాయ్ పటేల్, బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల త్యాగాలను స్మరిస్తూ... కృషి ఉంటే ఏదయినా సాధించవచ్చు" అని నిరూపించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వినయం -- దేశభక్తి: చెట్టు ఎదిగే కొద్దీ ఒదిగి ఉన్నట్లే, ఎంత ఎత్తుకు ఎదిగినా వినయాన్ని వీడకూడదని తెలిపారు. "దేశం మనకేమిచ్చింది అనేదానికంటే, దేశానికి మనం ఏమి ఇచ్చాం" అనే నినాదంతో ముందడుగు వేయాలని సూచించారు. ఈ వేడుకల్లో కాకతీయ అపోలో విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్ భారతి, కాకతీయ సీబీఎస్ఈ డైరెక్టర్లు కాపా కార్తికేయ - సుష్మాంజలి, క్లైవర్ నెస్ట్ డైరెక్టర్ మతి కాపా స్ఫూర్తితో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.?వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు ఆకట్టుకోగా, ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రెడ్డిగూడెం, ఆగస్టు 15, తెలుగు నేషనల్ న్యూస్ : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లోని వాడవాడలా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ గ్రామాల్లో జాతీయ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ యూత్ కమిటీల క్లస్టర్ ఇంచార్జ్ ముప్పిడి నాగేశ్వరరెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మార్వో జే సుశీల దేవి,స్థానిక ఎస్సై శ్రీను, ఏవో టిప్పు సుల్తాన్, టిడిపి యువ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు, మైలవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లాది పోతురాజు, అన్ని శాఖల ప్రభుత్వాధికారులు, ఆటో యూనియన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష



అమరావతి,మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో.80 సంవత్సరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాసరావు వర్ల రామయ్య తో టిడిపి ముఖ్య నాయకులతో కలసి జాతీయ జెండా కార్యక్రమంలో హాజీ హసన్ భాష రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు. అనంతరం జాతీయ నాయకులకు నివాళులర్పించారు.

## జనసేన కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మైలవరం, ఆగస్టు 15 తెలుగు నేషనల్ న్యూస్: 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మైలవరం జనసేనపార్టీ ఆఫీస్ లో మైలవరం నియోజకవర్గ ఇంచార్జీ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)చేతుల మీదుగా జాతీయ జండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మిఠాయిలు పంచి వక్తలు దేశ నాయకుల గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ,మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, మైలవరం టౌన్ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు, మైలవరం మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్, మైలవరం టౌన్ ఉపాధ్యక్షులు రవితేజ, చంద్రగూడెం గ్రామ అధ్యక్షులు ఆయించ శివరాం ప్రసాద్, చంద్రగూడెం పిఎసిఎస్ డైరెక్టర్ ప్రత్తి తిరుపతి రావు, కూసుమంచి కిరణ్ కుమార్, గుర్రాజుపాలెం గ్రామ అధ్యక్షులు మెరుగు నాగేశ్వరరావు(నాని),శీలం కృష్ణ మూర్తి, కందుల సాంబయ్య, రాయుడు నాగరాజు, మత్తి హరిక్రిష్ణ, చంద్రాల మురళి కృష్ణ, తోట మాధవరావు, కడియం రామయ్య, శీలం సుబ్బారావు, వీర్ల పౌల్ రాజ్, మాదాసు సుబ్బారావు మరియు జనసైనికులు కల్యాణ్,పెద్దరపు శ్రీ సాయి కృష్ణ, తమ్ముండ్రు నవీన్, వీరమహిళలు దద్దనాల చంద్రకళ, మురళీకృష్ణ, గంటా శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు శ్రీనివాసరావు, వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం ఏసిపి పి రామచంద్రరావుకు ఉత్తమ సేవా పథకం అవార్డు



మైలవరం, ఆగస్టు 15: తెలుగు నేషనల్ న్యూస్: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మైలవరం ఏసిపి పి రామచంద్రరావుకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, విశిష్ట సేవలు అందించిన ప్రస్తుత మైలవరం డివిజన్ ఏసిపి పి రామచంద్రరావు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు నిరంతరం కృషి చేస్తున్న ఏసిపి పి రామచంద్రరావు సేవలకు ఈ అవార్డు ఒక గొప్ప గుర్తింపుగా నిలిచింది. పోలీస్ శాఖలో విధి నిర్వహణ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, సమర్థవంతమైన నాయకత్వం మరియు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందించడం జరిగింది. ఈ అవార్డు మైలవరం డివిజన్ పోలీస్ సిబ్బంది మొత్తానికి ఎంతో గర్వకారణమైన విషయమని ఏసిపి పి రామచంద్రరావు సేవలు డివిజన్ పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని మైలవరం డివిజన్ పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైలవరం డివిజన్ పోలీస్ సిబ్బంది తరఫున ఏసీపీ రామచంద్రరావుకి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని విజయాలు సాధించి, ఉన్నతమైన పురస్కారాలు అందుకుంటూ పోలీస్ శాఖకు, మైలవరం డివిజన్‌కు మరింత గౌరవాన్ని తీసుకురావాలని మైలవరం డివిజన్ పోలీస్ సిబ్బంది మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## గలీవర్' చిత్ర ట్రైలర్ పాట పోస్టర్‌ను విడుదల చేసిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం ఆగస్టు 15 : ఎస్.బి.కే డ్రీమ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై భరత్ కుమార్ సిగిరెడ్డి నిర్మించి, కథానాయకుడిగా నటిస్తూ విజయ్ మల్లాడి దర్శకత్వంలో 'గలీవర్' ట్రావెల్ అండ్ లవ్ అనే క్యాప్షన్ తో రూపుదిద్దుకున్న చిత్ర ట్రైలర్, పాట మరియు పోస్టర్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం రాజమహేంద్రవరంలోని తమ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... స్థానిక వనరులను, యువ కళాకారులను ప్రోత్సహిస్తూ అందమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిన్న సినిమా పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. చిత్రంలో నటించిన కథానాయికలు శ్రీనిజ, మాధుర్య శరణ్య, కోమలి, నిఖిత, శ్వేతలతో పాటు సాంకేతిక నిపుణులు వినీత్ ఆర్య (డిఓపి), తరుణ్ రాణా ప్రతాప్ (సంగీతం) తదితర యువ బృందం పడిన శ్రమ సఫలీకృతం కావాలని కోరుతూ చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులకు వీడ్కోలు పలికిన మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం ఆగస్టు 15 : సంస్కృతి, వారసత్వ సంపద అయిన హస్తకళల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటుచేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించడం ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 6 ప్రధాన క్లస్టర్లను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం రాజమహేంద్రవరంలోని షెల్టాన్ హోటల్ వద్ద ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వారి సతీమణి అన్నా కొణిదెల దంపతులకు మంత్రి కందుల దుర్గేష్ ఘనంగా వీడ్కోలు పలికారు.

## తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పురందరేశ్వరి

రాజమహేంద్రవరం ఆగస్టు 15 : ఏ తల్లీ ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం అధునాతన "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" వాహనాలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.. శనివారం రాజమహేంద్రవరం గవర్నమెంట్ ఆస్పత్రి ప్రాంగణంలో తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను కొబ్బరికాయ కొట్టి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించడం మరియు మాతా, శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించడమే 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' సాధనలో ప్రభుత్వ మూల ఉద్దేశమని అన్నారు... ప్రసవానంతరం బాలింతలను సురక్షితంగా ఇంటికి చేర్చడంతో పాటు, ప్రసవానికి ముందు చెకప్‌లు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు, తీవ్ర రక్తహీనతతో ఐరన్/సుక్రోజ్ ఇంజెక్షన్లు అవసరమైన గర్భిణులను ఆస్పత్రికి తీసుకురావడానికి ఈ వాహనాలు ఉపయోగపడతాయని వివరించారు. ఇవి పూర్తిగా బ్రాండ్ న్యూ ఏసీ వాహనాలని, ప్రయాణికుల భద్రత కోసం 6 ఎయిర్ బ్యాగ్‌లు, జీపీఎస్ ట్రాకింగ్, అత్యవసర సమయాల్లో సహాయం కోసం ఎస్ ఓ ఎస్ బటన్, 102 కాల్ సెంటర్ సదుపాయాలతో రూపొందించబడ్డాయని తెలిపారు. గర్భిణులు మరియు బాలింతలు 102 సంఖ్యకు కాల్ చేసి ఉచితంగా ఈ సేవలను పొందవచ్చని పేర్కొన్నారు.. ఏఎన్ఎం లు, పిహెచ్‌సి సిబ్బంది సమన్వయంతో గర్భిణులను ఆసుపత్రికి తీసుకువచ్చి, క్షేమంగా తిరిగి ఇంటికి చేరుస్తారని వెల్లడించారు. ఈ వాహనాలను ఇవాళ తూర్పుగోదావరి జిల్లాలో ప్రారంభించుకున్నామని.. సుదూర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇవి ఎక్కువగా ఉపయోగపడతాయని,వీటిని సద్వినియోగం చేసుకొని సరైన చికిత్సలు పొందాలని సూచించారు.. ఈ కార్యక్రమానికి అటు అధికారులు, రాజకీయ నాయకులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వాహనాలనే ఎప్పటికప్పుడు వాహనాల నిర్వహణ సక్రమంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు వందనం సమర్పించిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్,



బాపట్ల జిల్లా ఆగస్టు 15 : విలువలతో కూడిన విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసం పొందుతూ నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ ప్రజలకు రక్షణగా నిలవాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగష్టు 15, శనివారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ గారు పోలీస్ సాంప్రదాయ వందనాల నడుమ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి, అధికారులకు మరియు జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, చిన్నారులకు, పోలీస్ సిబ్బందికి మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో స్వాతంత్య సమర వీరుల త్యాగఫలమే ఈరోజు మనము అనుభవిస్తున్నమన్నాము. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుండి విముక్తి మాత్రమే కాదని, సమాజంలో ప్రజలందరూ స్వేచ్ఛగా, భయం లేకుండా, గౌరవంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమేనన్నారు. ఈ బాధ్యత ముందువరస రక్షకులుగా పోలీస్ శాఖపై ఉందన్నారు. ప్రతిరోజూ మనం ధరించే యూనిఫామ్ కేవలం అధికారాన్ని మాత్రమే కాక, బాధితులకు ఆసరా మరియు భరోసానిచ్చే బాధ్యతను కూడా ఇస్తాయన్నారు. ముఖ్యంగా బాపట్ల జిల్లా ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మహిళలు, చిన్నారుల భద్రత, నేరస్థుల గుర్తింపు, మాదకద్రవ్యాల నిరోధం, రహదారి భద్రత వంటి అనేక అంశాలలో పోలీస్ శాఖ చూపే పనితీరు ప్రజలలో చైతన్యాన్ని నింపడంలో ప్రత్యక్ష ప్రభావం చూపిస్తుందన్నారు. పోలీసులందరూ నిజాయితీ, క్రమశిక్షణ, అప్రమత్తత, నిష్పాక్షికత, మానవత్వం, కలిగి ఉండి, ప్రజల స్వేచ్ఛను, రక్షణను కాపాడేందుకు విలువలతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖ బలం, నిజాయితీగా, నిష్పాక్షికంగా పనిచేయడమే మన ధర్మం. మన దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మన బాపట్ల జిల్లా శాంతిభద్రతలు మరియు అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, ఏఆర్ డిఎస్పీ పి.కృష్ణంరాజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



కర్నూలు:ఆగస్టు 15 (: కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్,ఐపీఎస్ జాతీయ



పతాకాన్ని ఆవిష్కరించి,జెండా వందనం గావించారు.అనంతరం పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులు,సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐలు మధుసూదనరావు,కేశవరెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి,ఉస్మాన్,ఎస్పీ సీసీ సాకేత్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు రేంజ్ డీఐజీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్..

కర్నూలు, ఆగస్టు 15 (ప్రజా ఎక్స్‌ప్రెస్): కర్నూలు రేంజ్ డీఐజీ క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ





ప్రవీణ్,ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం గావించారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా డీఐజీ గారు పోలీసు అధికారులు,సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవి, కర్నూలు రేంజ్ డీఐజీ గారి మేనేజర్ రత్న ప్రకాష్, సీఐ (లైజనింగ్ ఆఫీసర్) తిక్కస్వామి, డీఐజీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ హుదా మదరస ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

ఎమ్మిగనూరు, ఆగస్టు 15.: ఎమ్మిగనూరు పట్టణంలోని గోనెగండ్ల రోడ్డులో ఉన్న అల్ హుదా మదరస ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనాబ్ సి.ఎం.డి.సిబాహ్ తుల్లా ఉమారి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,మువ్వన్నెల జెండాకు గౌరవ వందనం





చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మువ్వన్నెల జెండాలోని ప్రతి రంగు,జాతీయ పతాకం కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో మహనీయుల త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పరాయి పాలన నుంచి స్వేచ్ఛను సాధించుకున్న రోజు స్వాతంత్ర్య దినోత్సవమని, ఇది ప్రతి భారతీయుడి పండుగ అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మదరస కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జి.ఎం.డి.ఇక్బాల్,మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్,జి.సులేమాన్ బాషా,కె.ఎం.డి.మూసా మౌలానా,తలమారి ఉమర్ మౌలానా, అల్ హుదా మదరస కరస్పాండెంట్ శ్రీమతి సయ్యద్ శాంసున్నిసా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కె.కంటి ఆసుపత్రిలో నేడు ప్రత్యేక వైద్య శిబిరం..

## - వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

## - ఆర్.కె.కంటి ఆసుపత్రి నిర్వాహకులు,కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.హేమంత్ కుమార్...




ఎమ్మిగనూరు:ఆగస్టు 15 : ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్.కె.కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆగస్టు 16న ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. హేమంత్ కుమార్ తెలిపారు.శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు కంటి శుక్లాలు ఉన్న వారికి ఆధునిక ఫాకో ఎమల్సిఫికేషన్ విధానంలో శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రూ.12,000 విలువైన చిన్న కోత కంటి శస్త్రచికిత్సను రూ.8,000కే,రూ.16,000 విలువైన లేజర్ కంటి శస్త్రచికిత్సను రూ.10,000కే అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే విదేశీ కటకం ధరపై 30 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. శిబిరానికి హాజరయ్యే వారు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.సమయం: ఉదయం 11 గంటల నుంచి స్థలం: ఆర్.కె. కంటి ఆసుపత్రి, ఎమ్మిగనూరు సంప్రదించాల్సిన నంబర్లు: 08512-228126, 79975-53838

# న్యాయవాదుల భద్రతకు ప్రత్యేక చట్టం అవసరం..

- న్యాయవాదులకే రక్షణ లేకుంటే సామాన్యులకు న్యాయం ఎలా?
- పోలీసుల తీరుపై న్యాయవాది సాయికుమార్ తీవ్ర ఆగ్రహం
- ఇబ్బందిలో పడకుండా పునరావృతం కాకుండా కఠిన చర్యలు అవసరం..
- న్యాయవాదుల భద్రతకు ప్రభుత్వం బద్ధత వహించాలి..
- ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి..



ఆదోని:ఆగస్ట్ 15: న్యాయవాదులపై జరుగుతున్న దాడులు,బెదిరింపులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని న్యాయవాది సాయికుమార్ డిమాండ్ చేశారు.న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేకంగా లాయర్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు.న్యాయవాదులు తమ విధుల్లో భాగంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని,కొన్ని సందర్భాల్లో దాడులు,బెదిరింపులకు గురవుతున్నారని సాయికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారని,అలాంటి వారికి రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,విధులు నిర్వహించే సమయంలో వారికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.పోలీసుల తీరుపై కూడా సాయికుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.“న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు న్యాయం, భద్రత ఎలా లభిస్తుంది?” అని ఆయన ప్రశ్నించారు. న్యాయవాదుల భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని, ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని సాయికుమార్ డిమాండ్ చేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తుగ్గలి, ఆగస్టు 15 : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవి ఆధ్వర్యంలో వారి కార్యాలయం సిబ్బందితో కలిసి అలాగే స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రాచపాటి రామాంజినమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీవో విశ్వమోహన్ సమక్షంలో వారి కార్యాలయం సిబ్బందితో కలిసి అలాగే స్థానిక తుగ్గలి పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది సమక్షంలో అలాగే జొన్నగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో వారి సిబ్బంది సమక్షంలో అలాగే తుగ్గలిలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కిరణ్, డాక్టర్ రోజారమణి ఆధ్వర్యంలో వారి వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు ఆశా కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వాతంత్ర్య ఉత్సవాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. అలాగే జాతీయ జెండా ఉద్యమ స్ఫూర్తితో ప్రజల్లో దేశభక్తిని జాతీయ స్ఫూర్తిని చాటాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు.

# సుపరిపాలనతో సంక్షేమము అభివృద్ధి



తుగ్గలి, ఆగస్టు 15: తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సుపరిపాలనతో ప్రజలకు సంక్షేమము అభివృద్ధి చేకూరుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు బత్తిన వెంకటరాముడు అన్నారు. ఇంటింటికి టీడీపీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఆదేశాలతో శనివారం మండల పరిధిలోని కోతికొండ గ్రామంలో ఆ గ్రామానికి చెందిన స్థానిక టీడీపీ నాయకులు సమక్షంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని ఆ పార్టీ శ్రేణులతో కలిసి డోర్-టు-డోర్ తిరుగుతూ ఆ పార్టీ రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలతో కూడిన సంక్షేమ పథకాల ప్రగతితో ముద్రించి ఇచ్చిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ ఆ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటి లబ్ధిని ప్రజలకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ ప్రగతిని అభివృద్ధిని సైతం పరుగులు పెట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో మారెళ్ళ అశోక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వై.వీ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ రాంపల్లి శీను, స్థానిక టీడీపీ నాయకులు శ్రీనివాస గౌడ్, అయ్యన్న, నారాయణ, వెంకటరెడ్డి, అర్జునప్ప, పెద్దయ్య, రాముల విజయ్, రవి అలాగే టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి, టీడీపీ నేతలు బీసీ వెంకటస్వామి, చంద్రశేఖర్ యాదవ్, డీలర్ తిప్ప యాదవ్, సలింద్ర ఎల్లప్ప యాదవ్, ఎడవలీ తిమ్మప్ప, బర్మా వీరేష్, మసాల శీను, డాక్టర్ చంద్ర, ప్రతాప్ యాదవ్, పలువురు టీడీపీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి



తుగ్గలి, ఆగస్టు 15 : ఎందరో మహనీయుల త్యాగాలు వారి అలుపెరుగని పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలని నాటికి నేటికి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని టీడీపీ నాయకులు బత్తిన వెంకటరాముడు అన్నారు. ఇంటింటికి టీడీపీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆదేశాలతో శనివారం మండల పరిధిలోని కోతికొండ గ్రామంలో ఆ గ్రామానికి చెందిన స్థానిక టీడీపీ నేతలతో కలిసి ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణుల సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో మారెళ్ళ అశోక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వై.వీ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ రాంపల్లి శీను, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి, టీడీపీ నేతలు బీసీ వెంకటస్వామి, చంద్రశేఖర్ యాదవ్, కొమ్ము వెంకటేష్, శ్రీనివాస గౌడ్, రాముల విజయ్, అయ్యన్న, నారాయణ, అర్జునప్ప, వెంకటరెడ్డి, పెద్దయ్య, రవి, డీలర్ తిమ్మప్ప యాదవ్, ఎడవలి తిమ్మప్ప, సలింద్ర ఎల్లప్ప యాదవ్, ప్రతాప్ యాదవ్, బర్మా వీరేష్, డాక్టర్ చంద్ర, మసాలా శీను, పలువురు టీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతి



తుగ్గలి, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (పీఎం-శ్రీ ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతిలో ఆ పాఠశాలకు సంబంధించి అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు అదే పాఠశాలకు చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు ఆ పాఠశాల హెచ్ఎం రాజమోహన్ సమక్షంలో ప్రస్తుత విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి నగదు బహుమతిని అందజేశారు. ఇందులో మమత అనే విద్యార్థికి మొదటి బహుమతి కింద రూ.2,500, అలాగే సాహితీ అనే విద్యార్థికి రెండవ బహుమతి కింద రూ.1,500, అలాగే అనిల్ అనే విద్యార్థికి మూడో బహుమతి కింద రూ.1,000 నగదు బహుమతిని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అయితే ఇలా గత కొంతకాలంగా విద్యార్థులను నగదు బహుమతితో ప్రోత్సహించడం ద్వారా ఆ నగదు బహుమతి వారి ఉన్నత చదువులకు బాటలు వేస్తాయని పలువురు కొనియాడుతూ మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘును వారందరూ కలిసి అభినందించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఉత్తమ అధికారులు ఎంపిక



తుగ్గలి, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవ వేళ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో వివిధ శాఖలకు సంబంధించిన పలువురు అధికారులు ఉత్తమ సేవలందించిన అధికారులుగా ఎన్నికయ్యారు. ఇందులో భాగంగానే పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, ఆర్అండ్‌బీ ఏఈ సునీల్, డిప్యూటీ తహసీల్దార్ సుదర్శనం, ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాల హెచ్ఎం రోజారాణి, వీఆర్వో రాజేశ్వరి, తుగ్గలిలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసిస్ట్ రమేష్, వీబీ-జీ-రామ్-జీ ఉపాధి హామీ పథకం క్లస్టర్ టీఏ వెంకప్ప ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. వీరందరూ శనివారం కర్నూలు నగరంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వారు జిల్లా కలెక్టర్, అలాగే ఆయా శాఖలకు సంబంధించిన జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో పాటు మంత్రుల చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాల అవార్డును ప్రశంస పత్రాలను అందుకున్నారు. అయితే అంకితాభావంతో ప్రభుత్వ సేవల్లో ఉత్తమ పనితీరును కనపరిచినందుకు తమ సేవలను గుర్తించి తమకు సంబంధించిన సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఉత్తమ అవార్డులకు ఎంపిక చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అంతేగాక మండలంలోని వివిధ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ అధికారులుగా ఎంపికైన ఉద్యోగులను మండలంలోని ఆయా శాఖలకు చెందిన పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, శ్రేయోభిలాషులు వారిని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందు ముందు మరింతగా కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలను సకాలంలో అందించి వారి మన్ననలను పొందాలని వారు ఆ కంకిస్తూ వారికి అభినందనలు తెలియజేశారు.

# కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి..

కర్నూలు: ఆగస్టు 15:.: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి జాతీయ పతాకాన్ని





ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలు,త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సంక్షేమం,జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ మరింత సమర్థవంతంగా చేరువ చేసేలా కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకానికి ఏడాది..మహిళలతో కలిసి బస్సులో ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి ప్రయాణం...



ఎమ్మిగనూరు:ఆగస్ట్ 15.: 80వ స్వాతంత్ర్య దినోత్సవం,స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మిగనూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఎమ్మెల్యే డా.బి.వి.జయనాగేశ్వర రెడ్డి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మహిళలకు రూ.0 టికెట్లను అందించి, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు.స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు పొందుతున్న ప్రయోజనాలు,వారి కుటుంబాలకు కలుగుతున్న ఆర్థిక వెసులుబాటు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రయాణ ఖర్చులు తగ్గి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతోందని మహిళలు ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ విజయవాడ, తిరుపతి, అనంతపురం, కర్నూలు తదితర ప్రాంతాలకు తమ అవసరాల కోసం ఎలాంటి ప్రయాణ భారం లేకుండా వెళ్లగలుగుతున్నారని తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణానికి అయ్యే ఖర్చును కూటమి ప్రభుత్వం భరిస్తోందన్నారు. మహిళల



ఆర్థిక స్వావలంబన, స్వేచ్ఛాయుత ప్రయాణం,భద్రతకు స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని చెప్పారు.మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ వారికి మరింత స్వేచ్ఛ కల్పించడమే ఈ పథకం లక్ష్యమన్నారు.కూటమి ప్రభుత్వం ప్రతి వర్గం ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకువస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం మహిళలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే..స్త్రీ శక్తి పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలిపారు.

# దేశభక్తి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి..

## - 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి..



ఎమ్మిగనూరు:ఆగస్టు 15 : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా.బి.వి.జయనాగేశ్వర రెడ్డి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు,నర్సులు, సిబ్బంది,హెచ్‌డీసీ సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిని అభినందించారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.విద్యార్థినులు నిర్వహించిన జాతీయ పతాక పరేడ్,దేశభక్తి గీతాలు,నృత్య ప్రదర్శనలు,ప్రసంగాలను వీక్షించి అభినందించారు.గత విద్యా సంవత్సరంలో పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు స్టేషనరీ అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎమ్మిగనూరు అభివృద్ధికి విశేష కృషి చేసిన పద్మశ్రీ మాచాని సోమప్ప,స్వర్గీయ బి.వి.మోహన్ రెడ్డి సేవలను ఎమ్మెల్యే గుర్తుచేశారు.వారు చూపిన అభివృద్ధి



బాటలోనే ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు,డిజిటల్ లెర్నింగ్,పోషకాహారం,మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.“స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి” అని విద్యార్థులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్,టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు,కమిటీ సభ్యులు,రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్,పట్టణ అధ్యక్షులు,పార్టీ నాయకులు, వైద్యులు, సిబ్బంది,ఉపాధ్యాయుల,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

### ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో నిర్మలా సీతారామన్ సమావేశం

ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలని నిర్మల సూచన

మనం చేసే తప్పు ఇతరులకు నష్టం కలిగించవచ్చన్న నిర్మల



ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. "మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు" అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. "మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి" అని ఆమె సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన ఇంటర్న్‌లు పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు సంపాదిస్తున్నారని నిర్మలా సీతారామన్ అభినందించారు. పీఎంఐఎస్ పథకం ద్వారా యువతకు భారత్‌లోని టాప్ 500 కంపెనీల్లో 12 నెలల హ్యాండ్స్-ఆన్ అనుభవం లభిస్తోందని, విద్యా-పరిశ్రమ మధ్య గ్యాప్‌ను తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపారు.

## ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు.. హర్మూజ్ జలసంధి ఇరాన్‌దే: ట్రంప్ ప్రకటనపై ఇరాన్ కౌంటర్

హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానన్న ట్రంప్

ట్రంప్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్ మంత్రి కాజెమ్ గరీబాబాడీ

హర్మూజ్ పై పూర్తి నియంత్రణ తమ చేతుల్లోనే ఉంటుందని వ్యాఖ్య



ఢిల్లీ: అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మాటల యుద్ధం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. ఇరాన్‌తో జరుగుతున్న పోరులో విజయం సాధించిన అనంతరం హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ విదేశాంగ శాఖ అత్యంత ఘాటుగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా మండిపడిన ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కాజెమ్ గరీబాబాడీ, ఒక సోషల్ మీడియా ట్వీట్ ద్వారానో, యుద్ధనౌకలతో బెదిరించడం ద్వారానో లేదా ఎన్నికల ఉపన్యాసాలతోనో హర్మూజ్ జలసంధిని ఎవరూ ఆక్రమించలేరని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి ఇరాన్‌దేనని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్ విధించిన షరతులను అంగీకరించే వరకు జలసంధిని మూసివేయడం లేదా తెరవడం పూర్తిగా ఇరాన్ కమాండ్ నియంత్రణలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా జరిగే ఈ వ్యూహాత్మక మార్గంలో అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

### రాష్ట్రపతి భవన్ 'ఎట్ హోమ్'లో

## ఈసారి ఏం వడ్డిస్తారో తెలుసా?

రాష్ట్రపతి భవన్‌లో నేడు 'ఎట్ హోమ్' విందు

నాలుగు రాష్ట్రాల వంటకాలు మెనూలో ప్రత్యేకం

ఇండోరీ పోహాకు ప్రత్యేక స్థానం

గోవా నుంచి పటోలియో, డోడోల్

ఛత్తీస్‌గఢ్ నుంచి మినీ ఫర్రా, బఫౌరీ



రాష్ట్రపతి భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం అంటే ప్రత్యేకతే. ఈసారి ఆ ప్రత్యేకత విందులోనూ కనిపించనుంది. దేశం నలుమూలల రుచులను ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా 'ఎట్ హోమ్' విందు మెనూను సిద్ధం చేశారు. నాలుగు రాష్ట్రాల సంప్రదాయ వంటకాలతో అతిథులకు విందు ఇవ్వనున్నారు. మధ్యప్రదేశ్, గోవా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రుచులు ఈ మెనూలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

మధ్యప్రదేశ్ రుచి

మెనూలో ఇండోరీ పోహా ప్రత్యేకంగా నిలవనుంది. అటుకులతో తయారయ్యే ఈ వంటకానికి జీరావన్ మసాలా, సేవ్, కొత్తిమీర, ఉల్లిపాయ, దానిమ్మ గింజలు జోడిస్తారు. కారం, పులుపు, తీపి, కరకరలాడే రుచులు కలిసిన ఈ పోహా ఇండోర్ ప్రత్యేకతను చాటనుంది.

గోవా నుంచి రెండు తీపి వంటకాలు

గోవాకు చెందిన పటోలియో మెనూలో ఉంది. పసుపు ఆకుల్లో బియ్యపు పిండితో చేసిన మిశ్రమాన్ని చుట్టి ఆవిరిపై ఉడికిస్తారు. లోపల కొబ్బరి, బెల్లం, యాలకుల మిశ్రమం ఉంటుంది. డోడోల్ మరో గోవా ప్రత్యేకత. కొబ్బరి పాలు, బెల్లం, బియ్యపు పిండితో తయారయ్యే ఈ తీపి వంటకం మృదువుగా, చిక్కగా ఉంటుంది.

ఛత్తీస్‌గఢ్ సంప్రదాయ రుచులు

ఛత్తీస్‌గఢ్ నుంచి మినీ ఫర్రా, బఫౌరీ విందులో చోటు దక్కించుకున్నాయి. బియ్యపు పిండితో చేసే ఫర్రాలో శనగపప్పు, మసాలాలు కలుపుతారు. బఫౌరీని శనగపప్పుతో తయారు చేసి ఆవిరిపై ఉడికిస్తారు. చట్నీతో కలిపి వడ్డిస్తారు.

మహారాష్ట్ర రుచి

మహారాష్ట్ర నుంచి ఖమాంగ్ కాక్డీని ఎంపిక చేశారు. దోసకాయ, కొబ్బరి, వేయించిన పల్లీలు, పచ్చిమిర్చి, కొత్తిమీరతో దీన్ని తయారు చేస్తారు. ఆవాలతో చేసే తాలింపు దీనికి ప్రత్యేకమైన రుచిని ఇస్తుంది.

చిరుధాన్యాలతో పాయసం

కోడో మిల్లెట్ ఖీర్ ఈసారి మరో ప్రత్యేక ఆకర్షణ. కోడో మిల్లెట్, పాలు, చక్కెర లేదా బెల్లంతో దీన్ని తయారు చేస్తారు. యాలకులు, కుంకుమపువ్వు, డ్రై ఫ్రూట్స్ జోడించి వడ్డిస్తారు. ఈ విందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, రాజకీయ ప్రముఖులు, దౌత్యవేత్తలు, విదేశీ రాయబారులు సహా 500 మందికిపైగా అతిథులు హాజరుకానున్నారు. భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, ప్రకృతితో ప్రజల అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈసారి విందును రూపొందించారు.

## భారత రక్షణ రంగంలో కొత్త శకం..

# రిలయన్స్-రోల్స్ రాయిస్ చారిత్రక ఒప్పందం!

ఏఎంసీఏ యుద్ధ విమానం కోసం భారత్‌లో ఇంజిన్ల తయారీ

చేతులు కలిపిన రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటన్ సంస్థ రోల్స్ రాయిస్

భారత్‌కు 100 శాతం టెక్నాలజీ బదిలీ, పూర్తి ఐపీ హక్కులు

యుద్ధ విమానాల ఇంజిన్ల కోసం విదేశాలపై ఆధారపడటానికి తెర

ఆత్మనిర్భర్ భారత్ దిశగా వ్యూహాత్మక ముందడుగు



ఢిల్లీ: భారత రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో కీలక ముందడుగు పడింది. దేశీయంగా నిర్మిస్తున్న ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ 'ఏఎంసీఏ' (అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) కోసం అవసరమైన శక్తివంతమైన ఇంజిన్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి, తయారు చేయడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటన్‌కు చెందిన ప్రముఖ ఏరోస్పేస్ దిగ్గజం రోల్స్-రాయిస్ ఒక మెగా ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంతో యుద్ధ విమాన ఇంజిన్ల కోసం విదేశాలపై ఆధారపడటానికి తెరపడనుంది. ఈ చారిత్రాత్మక ఒప్పందం ప్రకారం, రోల్స్-రాయిస్ తన నెక్స్ట్ జనరేషన్ ఫైటర్ జెట్ ఇంజిన్ టెక్నాలజీని (110 కిలోన్యూటన్ల సామర్థ్యం) భారత్‌కు పూర్తిగా బదిలీ చేయనుంది. దీనిపై పూర్తి మేధోసంపత్తి హక్కులు (ఐపీఆర్) కూడా భారత్‌కే దక్కనున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా రిలయన్స్ ఏరోస్పేస్ విభాగం, దేశీయంగా ఈ ఇంజిన్ల తయారీ, అసెంబ్లీ, టెస్టింగ్, భవిష్యత్తు నిర్వహణ (ఎంఆర్‌వో) బాధ్యతలను చూసుకుంటుంది. డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తున్న ఏఎంసీఏ మార్క్-2 యుద్ధ విమానాలకు ఈ ఇంజిన్లను అమర్చనున్నారు. ప్రస్తుతం తేజస్ ఎంకే-1ఏ, ఎంకే-2 వంటి యుద్ధ విమానాలు అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ (జీఈ) ఇంజిన్లపై ఆధారపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో, తాజా ఒప్పందంతో భారత్ ఈ రంగంలో స్వయంసమృద్ధి సాధించనుంది. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి కొద్ది దేశాల సరసన ఫైటర్ జెట్ ఇంజిన్లను సొంతంగా తయారుచేసే సామర్థ్యం ఉన్న దేశంగా భారత్ అవతరించనుంది. పూర్తి ఐపీ హక్కులు ఉండటంతో భవిష్యత్తులో మిత్రదేశాలకు ఈ ఇంజిన్లను ఎగుమతి చేసే అవకాశం కూడా ఉంటుంది. రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' విధానానికి ఈ ఒప్పందం మరింత ఊతాన్నిచ్చింది. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా దేశంలో ఏరోస్పేస్ సరఫరా వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, వేలాది మంది ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పరిణామం భారత వైమానిక దళ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, అంతర్జాతీయంగా దేశ వ్యూహాత్మక బలాన్ని కొత్త శిఖరాలకు చేర్చనుంది.

# 108 ముక్కలుగా చేసి నదిలో కలిపేస్తారు..

## ఈ తెగ అంత్యక్రియల వెనుక అసలు కథ ఇదే!

మోన్‌పాల సంప్రదాయంలో నీటి అంత్యక్రియల ఆచారం

తవాంగ్ ప్రాంతంలో ఈ ఆచారం ఉన్నట్లు ఆధారాలు

మృతదేహాన్ని 108 భాగాలు చేసి నదిలో కలిపే ఆచారం

108 సంఖ్యకు బౌద్ధంలో ప్రత్యేక ప్రాధాన్యం

కాలాలనుగుణంగా వచ్చిన మార్పులతో మారిన సంప్రదాయం



ఢిల్లీ: అరుణాచల్‌ప్రదేశ్‌లోని మోన్‌పా తెగకు చెందిన కొన్ని ప్రాంతాల్లో అంత్యక్రియల సంప్రదాయం ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. ముఖ్యంగా తవాంగ్ ప్రాంతంలో గతంలో అమల్లో ఉన్న ఓ ప్రత్యేక జల అంత్యక్రియల పద్ధతి గురించి పురాణాల్లో ప్రస్తావన ఉంది. ఇందులో మృతదేహాన్ని 108 ముక్కలుగా చేసి నదిలో కలిపేవారని చెబుతారు. అయితే కాలానుగుణంగా ఆచారాల్లో వచ్చిన మార్పుల వల్ల దీన్ని మోన్‌పా తెగ ఇప్పుడు పూర్తిగా పాటించడం లేదు. మోన్‌పాలపై టిబెటన్ బౌద్ధ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. బౌద్ధ విశ్వాసాల ప్రకారం మరణం తర్వాత ప్రాణం 'బార్డో' అనే మధ్యస్థ స్థితిలోకి ప్రవేశిస్తుందని నమ్ముతారు. ఇది 49 రోజుల వరకు కొనసాగుతుందని విశ్వాసం. ఈ సమయంలో మృతుల కోసం ప్రార్థనలు, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంత్యక్రియల విధానాన్ని నిర్ణయించడంలో లామాలు, మతపెద్దలు కీలక పాత్ర పోషిస్తారు. బౌద్ధ సంప్రదాయాల్లో 108 సంఖ్యకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రార్థనా మందిరాల్లో ఈ సంఖ్య కనిపిస్తుంది. మోన్‌పాల సంప్రదాయాల్లోనూ దీనికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్నట్లు చెబుతారు. శరీరం శాశ్వతం కాదనే బౌద్ధ భావన కూడా ఈ అంత్యక్రియల పద్ధతికి ఒక కారణంగా భావిస్తారు. సంప్రదాయ వివరాల ప్రకారం మృతదేహాన్ని నది వద్దకు తీసుకెళ్లి 108 ముక్కలుగా చేసేవారు. ఈ ప్రక్రియను 'థంపా'గా పిలిచే వ్యక్తి నిర్వహించేవారని చెబుతారు. అనంతరం మృతదేహ భాగాలను ఒక్కొక్కటిగా నదిలో వదిలేవారు. ప్రకృతిలో కలిసిపోయేలా శరీరాన్ని అప్పగించడమే ఈ పద్ధతి వెనుక ఉన్న భావనగా సంప్రదాయ కథనాలు చెబుతున్నాయి. అయితే మోన్‌పాల అంత్యక్రియలు ఇంతటితో పరిమితం కాలేదు. వివిధ ప్రాంతాల్లో దహనం, ఖననం, నీటిలో కలపడం, పక్షులకు వదిలేయడం వంటి పద్ధతులు కూడా ఉన్నట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. పర్వత ప్రాంతాల్లో కట్టెల లభ్యత, భౌగోళిక పరిస్థితులు కూడా అంత్యక్రియల విధానాలపై ప్రభావం చూపినట్లు పరిశోధకులు భావిస్తున్నారు. కాలంతోపాటు ఈ సంప్రదాయాల్లోనూ మార్పులు వచ్చాయి.

# 7 కోట్ల ఏళ్ల కిందట.. ఏడాదికి ఎన్ని రోజులు ఉండేవో తెలుసా?

7 కోట్ల ఏళ్ల క్రితం ఏడాదికి 372 రోజులు ఉండేవని వెల్లడి

ఒక రోజుకు 23 గంటల 31 నిమిషాలు మాత్రమే ఉండేదని గుర్తింపు

ఒమన్‌లో దొరికిన పురాతన నత్తచిప్ప శిలాజంపై పరిశోధన

అప్పట్లో చంద్రుడు భూమికి దగ్గరగా ఉండటమే కారణమని నిర్ధారణ

సముద్ర ఉష్ణోగ్రతలు కూడా ప్రస్తుతానికంటే ఎక్కువగా ఉండేవని వెల్లడి



ఢిల్లీ: భూమిపై ఒకప్పుడు ఏడాదికి 365 రోజులు కాదు, ఏకంగా 372 రోజులు ఉండేవని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సుమారు 7 కోట్ల ఏళ్ల క్రితం (క్రెటేషియస్ యుగం చివరిలో) ఒక రోజు నిడివి కేవలం 23 గంటల 31 నిమిషాలు మాత్రమే ఉండేదని, అంటే ఇప్పటికంటే దాదాపు అరగంట తక్కువని తేల్చారు. ఒమన్‌లోని అల్-హాజర్ పర్వత ప్రాంతంలో లభ్యమైన ఒకే ఒక్క పురాతన నత్త శిలాజంపై జరిపిన పరిశోధనలో ఈ ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరిశోధకులు 'టొరైటెస్ సాంచెజీ' అనే జాతికి చెందిన ఈ నత్త శిలాజంపై అత్యంత అధునాతన లేజర్ టెక్నాలజీతో విశ్లేషణ జరిపారు. ఈ జీవి తన తొమ్మిదేళ్ల జీవితకాలంలో దాని కర్పరంపై ఏర్పడిన రోజువారీ పెరుగుదల వలయాలను (గ్రోత్ రింగ్స్) లెక్కించారు. రసాయన విశ్లేషణ, విజువల్ కౌంటింగ్ వంటి మూడు పద్ధతుల్లో పరిశీలించి, సంవత్సరానికి కచ్చితంగా 372 రోజువారీ వలయాలు ఉన్నాయని నిర్ధారించారు. భూమి సూర్యుని చుట్టూ తిరిగే కక్ష్య కాలం (సంవత్సరం) దాదాపు స్థిరంగా ఉన్నందున, ఏడాదిలోని 372 రోజులను బట్టి ఒక రోజు నిడివి 23 గంటల 31 నిమిషాలుగా లెక్కించారు. భూభ్రమణం నెమ్మదిగా ఉండటానికి కారణం, అప్పట్లో చంద్రుడు భూమికి చాలా దగ్గరగా ఉండటమేనని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి వల్ల సముద్రాల్లో ఏర్పడే అలల ఘర్షణ (టైడల్ ఫ్రిక్షన్) కారణంగా భూమి తన చుట్టూ తాను తిరిగే వేగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం చంద్రుడు ఏడాదికి సగటున 3.82 సెంటీమీటర్ల చొప్పున భూమికి దూరంగా జరుగుతున్నాడని, ఇదే ప్రక్రియ లక్షలాది సంవత్సరాలుగా కొనసాగుతోందని ఈ పరిశోధన రుజువు చేస్తోంది. ఈ శిలాజంపై చేసిన రసాయన విశ్లేషణలో మరిన్ని ఆసక్తికర విషయాలు తెలిశాయి. అప్పటి సముద్రపు ఉష్ణోగ్రతలు ఇప్పటికంటే చాలా ఎక్కువగా ఉండేవని తేలింది. అంతేకాకుండా, ఆధునిక జెయింట్ క్లామ్స్ లాగే ఈ జీవి కూడా సూర్యరశ్మి ద్వారా శక్తిని పొందే కిరణజన్య సంయోగక్రియ జరిపే సూక్ష్మజీవులతో సహజీవనం చేసిందని ఆధారాలు లభించాయి. ఈ పరిశోధన వివరాలు "పేలియోఓషనోగ్రఫీ అండ్ పేలియోక్లైమటాలజీ" జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఒకే ఒక్క శిలాజం భూమి-చంద్రుడి సంబంధంపై ఉన్న ఖగోళ సిద్ధాంతాలకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలవడమే కాకుండా, ఆనాటి జీవజాలం, వాతావరణ పరిస్థితులపై అత్యంత కీలక సమాచారాన్ని అందించింది.

# జాన్వీ - రష్మిక కాంబోలో ట్విస్ట్.. 'రాకా'లో సీక్రెట్ ఏంటి?



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబోలో రాబోతోన్న పవర్ ఫుల్ పాన్ వరల్డ్ సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ 'రాకా'. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ప్రతీ చిన్న వార్త నెట్టింట క్షణాల్లో వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్, నేషనల్ క్రష్ రష్మిక మందన్నల పాత్రలకు సంబంధించిన ఆసక్తికర వివరాలు లీకై సోషల్ మీడియాలో విపరీతమైన క్యూరియాసిటీని పెంచేస్తున్నాయి. ఆ లేటెస్ట్ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

గిరిజన రాణిగా జాన్వీ కపూర్: ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో జాన్వీ కపూర్ ఒక పవర్‌ఫుల్ గిరిజన అమ్మాయి పాత్రలో కనిపించబోతుందట. ఇది కేవలం అతిథి పాత్ర కాకుండా, కథను మలుపు తిప్పే అత్యంత కీలకమైన రోల్ అని టాక్. ఇక ఇప్పటివరకు గ్లామరస్ పాత్రల్లోనే మెరిసిన జాన్వీ, ఈ సినిమాలో చాలా విభిన్న పాత్రతో అలరించనుందని సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. రక్షకురాలిగా రష్మిక మందన్న: మరోవైపు రష్మిక మందన్న కూడా ఈ సినిమాలో ఓ ప్రత్యేకమైన రోల్ చేయబోతోందని సమాచారం. కథానాయకుడికి ఒక గైడ్‌గా, రక్షకురాలిగా వ్యవహరించే పాత్రలో రష్మిక కనిపించనుందట. సెంట్రల్ స్టోరీలైన్‌తో ఈమె పాత్రకు బలమైన కనెక్షన్ ఉండబోతోందని లీక్డ్ వార్తలు చెబుతున్నాయి. ఇక ఇప్పటివరకు చూడని డిఫరెంట్ లుక్స్‌లో ఈ ఇద్దరు భామలు అదరగొట్టబోతున్నారని టాక్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో వేసిన భారీ సెట్స్‌లో వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం అక్కడ అల్లు అర్జున్, దీపికా పదుకొణె కాంబినేషన్ సీన్లను చిత్రీకరిస్తున్నారు. ఇక ఈ భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌కు యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంగ్ సంగీతం అందిస్తున్నారు. బిగ్గెస్ట్ కాస్టింగ్‌తో రూపొందుతున్న ఈ సినిమా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోనే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా మారింది. 'రాకా' అంటే నిండు పౌర్ణమి అనే అర్థం ఉంది. చీకటి నుంచి వెలుగును నింపే యోధుడిగా అల్లు అర్జున్ కనిపించబోతున్నారని, సైన్స్ ఫిక్షన్ కథకి అట్లీ మైథలాజికల్ టచ్ ఇస్తున్నారని నెట్టింట రకరకాల థియరీలు వైరల్ అవుతున్నాయి. ఇక రోజుకో కొత్త వార్త బయటకు వస్తుండటంతో ఈ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందోనని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. జాన్వీ కపూర్, రష్మిక మందన్నల రోల్స్‌పై వస్తున్న కథనాలపై చిత్రబృందం ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. అయితే అట్లీ విజన్, బన్నీ ఊరమాస్ క్రేజ్ తోడు కావడంతో 'రాకా' సినిమా గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.



# 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'గా విక్టరీ వెంకటేశ్..



## పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌తో అంచనాలు డబుల్!

వెంకటేష్- అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న సినిమా ఫస్ట్ లుక్ విడుదల లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డిగా పవర్‌ఫుల్ ఆర్మీ ఆఫీసర్ పాత్రలో వెంకటేష్

**40 ఏళ్ల సినీ ప్రస్థానం సందర్భంగా ఫ్యాన్స్‌కు స్వాతంత్ర్య దినోత్సవ కానుక**
**ఈ చిత్రంలో మరో హీరోగా కల్యాణ్ రామ్..**
**హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి**
**2027 సంక్రాంతికి సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు**

విక్టరీ వెంకటేశ్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న ఐదవ సినిమాపై నెలకొన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులకు కానుకగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో వెంకటేశ్ పవర్ ఫుల్ ఆర్మీ ఆఫీసర్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. కౌంటర్ టెర్రరిజం, బందీలను విడిపించడంలో నిపుణుడైన సైనికాధికారిగా ఆయన పాత్ర ఉండబోతోందని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది. 1986లో 'కలియుగ పాండవులు' చిత్రంతో అరంగేట్రం చేసిన వెంకటేశ్, సినీ పరిశ్రమలో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో ఈ పోస్టర్‌ను విడుదల చేయడం విశేషం. ఇప్పటికే ఖీ2, ఖీ3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు.. వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబోలో ఇది ఐదో సినిమా కావడంతో ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నందమూరి కల్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తుండటం అదనపు ఆకర్షణ. వీరి సరసన హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి,




సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోందని, అనుకున్న సమయానికే చిత్రాన్ని పూర్తి చేయాలని చిత్రబృందం భావిస్తోంది. హిట్ కాంబినేషన్, భారీ తారాగణం, పండుగ సీజన్ విడుదల వంటి అంశాలతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.

# అమీర్ నెక్స్ట్ ప్రాజెక్ట్.. ఏం చేస్తున్నట్లు?



పర్సనల్ లైఫ్‌లో బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ రీసెంట్‌గా ఒక పెద్ద స్టెప్ తీసుకున్నాడు. జులై 5న గౌరీ స్ప్రాట్‌ను ప్రైవేట్ వేడుకలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పెళ్లి హడావుడి పూర్తి కావడంతో, ఇప్పుడు ఫోకస్ మొత్తం ఆయన సినిమాల మీద పడింది. స్క్రీన్ మీద హీరోగా అమీర్ చేయబోయే నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటి అనే క్యూరియాసిటీ ఇటు ఫ్యాన్స్ తో పాటు అటు ఇండస్ట్రీలో కూడా మొదలైంది. ప్రస్తుతం బాలీవుడ్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు లల్కార్. ఈ ప్రాజెక్ట్ కోసం సీనియర్ డైరెక్టర్ అశుతోష్ గోవారికర్‌తో అమీర్ ఖాన్ చేతులు కలుపుతున్నాడని గట్టిగా టాక్ అయితే వస్తోంది. లెజెండరీ క్రికెటర్ లాలా అమర్‌నాథ్ జీవితం ఆధారంగా ఒక పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాను ప్లాన్ చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇంకా ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. డెవలప్‌మెంట్ లో ఉందనే బజ్ మాత్రమే నడుస్తోంది. ఈ కాంబినేషన్ అనగానే జనాలకు వెంటనే గుర్తొచ్చే బ్లాక్ బస్టర్ సినిమా 'లగాన్'. ఆ సినిమా వచ్చి అప్పుడే పాతికేళ్లు పూర్తయింది. ఇన్నేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత అమీర్, అశుతోష్ మళ్లీ కలవడం ఇందులో ఒక ఎట్రాక్షన్. పైగా ఈసారి కూడా వీళ్లు ఎంచుకున్నది క్రికెట్ ప్లస్ పీరియడ్ ఇండియా బ్యాక్‌డ్రాప్ ఉన్న కథే కావడం ఇక్కడ మెయిన్ కనెక్షన్. పీరియడ్ సెటప్, క్రికెట్ అనగానే దీన్ని మరో 'లగాన్' అనుకుంటే పొరపాటే. ఇది కంప్లీట్ గా మరో సెటప్. ఆ సినిమా బ్రిటీష్ కాలం నాటి పన్నుల నేపథ్యంలో దర్శకుడు అల్లిన ఒక ప్యూర్ కల్పిత కథ. కానీ 'లల్కార్' అలా కాదు. ఇది లాలా అమర్‌నాథ్ రియల్ లైఫ్ జర్నీని బేస్ చేసుకుని తీస్తున్న బయోగ్రఫికల్ స్పోర్ట్స్ డ్రామా అని రిపోర్ట్స్ చెబుతున్నాయి. డైరెక్టర్, హీరో కాంబో, ఆ సెటప్ మినహా ఈ రెండు సినిమాలకు పోలిక లేదు. ఈ మూవీతో పాటు అమీర్ ఫ్యూచర్ లైనప్ లో మరో రెండు భారీ ప్రాజెక్టులు కూడా లైన్ లో ఉన్నాయి. 'త్రీ ఇడియట్స్' సీక్వెల్ ప్రస్తుతం డెవలప్‌మెంట్ స్టేజ్‌లో ఉందని గతంలో కన్ఫర్మ్ చేశాడు. అలాగే తన లాంగ్ టైమ్ డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారత్' వర్క్ గురించి కూడా గతంలోనే మాట్లాడాడు. అయితే ఇవి రెండు ఇప్పుడే వెంటనే సెట్స్ పైకి వెళ్లే సినిమాలు కాదు. భవిష్యత్తులో చేయబోయే ప్లాన్స్. పర్సనల్ లైఫ్ లో పెళ్లి చాప్టర్ పూర్తి కావడంతో, ఇక యాక్టింగ్ మీదే అమీర్ పూర్తిగా ఫోకస్ పెట్టనున్నాడు. త్రీ ఇడియట్స్ సీక్వెల్, మహాభారత్ ఫ్యూచర్ ప్లాన్స్ లో ఉన్నా, ఇమ్మీడియట్ లీడ్ ప్రాజెక్ట్‌గా అశుతోష్ గోవారికర్ సినిమానే బలంగా వినిపిస్తోంది. లాలా అమర్‌నాథ్ బయోపిక్ ను గనక అఫీషియల్ గా లాక్ చేస్తే పాతికేళ్ల తర్వాత అమీర్ ఖాన్ మళ్ళీ బ్యాట్ పట్టాల్సిందే.

# స్టన్నింగ్ లుక్.. క్రేజీ ఫోజ్.. టాక్సిక్ బ్యూటీ గ్లామర్ కి ఫ్యాన్స్ ఫిదా!



గ్లామర్ కి సరికొత్త నిర్వచనం చూపిస్తూ.. ఎప్పటికప్పుడు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ బాలీవుడ్ డ్యూటీ కియారా అద్వానీ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందంతో అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న ఈమె లేటెస్ట్ గ్లామర్ బ్యూటీగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో భాగంగానే ఇటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఆడియన్స్ ను అలరించే ప్రయత్నం చేస్తోంది కియారా అద్వానీ. గ్లామర్ లుక్ లో కియారా అద్వానీ.. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. స్టన్నింగ్ లుక్ లో క్రేజీ ఫోజులతో కుర్రకారు గుండెల్లో గుణపాలు దించేసింది. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఈ అవుట్ ఫిట్ అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా ఫ్యాషన్ ప్రియులకు సరికొత్త అనుభూతిని కలిగించింది. కియారా ధరించిన డ్రెస్ విషయానికి వస్తే.. మాస్కోకి చెందిన సే నో మోర్ లేబోల్ నుండి చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఐవరీ కోఆర్డ్ ఎన్సెంబుల్ డ్రెస్ తో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఆకట్టుకుంటున్న లేటెస్ట్ అవుట్ ఫిట్.. పెప్లమ్ ఫ్రిల్స్ తో నడుమ భాగంలో డిజైన్ చేసిన ఈ టాప్ భుజాల నుండీ కార్సెట్ జారుతున్నట్టు డిజైన్ చేసిన ఈ టాప్ చాలా ట్రెండీగా నిలిచింది. ఇక దీనికి కాంబినేషన్లో బాటమ్ గా అదే ఐవరీ కలర్ తో మ్యాక్సీ స్కర్ట్ డిజైన్ చేశారు. పైగా ఒక సైడ్ కి డీప్ కట్ తో డిజైన్ చేసిన ఈ స్కర్ట్ సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్ గా నిలిచింది. మొత్తానికైతే ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఈమె లుక్ మరింత అందంగా మారింది.





# ది ప్యారడైజ్ తో నాని కెరీర్‌ను రీడిజైన్ చేస్తున్నాడా?

ఒక స్టార్ హీరో కెరీర్‌లో కొన్ని సినిమాలు కేవలం ప్రాజెక్టులుగా మాత్రమే ఉంటాయి. కానీ కొన్ని సినిమాలు మాత్రం అతని ఇమేజ్‌ను తిరిగి నిర్వచించే ప్రయత్నాలుగా నిలుస్తాయి. నాని నటిస్తున్న ది ప్యారడైజ్ ప్రస్తుతం అలాంటి సినిమాగానే ఇండస్ట్రీ వర్గాల్లో డిస్కషన్‌కు వస్తోంది. ఈ సినిమా గురించి బయటకు వస్తున్న సంకేతాలు చూస్తే, నాని తన కెరీర్‌లో ఇప్పటివరకు నిర్మించుకున్న ఫ్యామిలీ హీరో ఇమేజ్‌కు పూర్తిగా భిన్నమైన దిశలో అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. గతంలో దసరాతో నాని రఫ్,



గ్రామీణ నేపథ్యంలోని పాత్రలో కనిపించినా, ది ప్యారడైజ్ మాత్రం ఆ ప్రయోగాన్ని మరింత తీవ్ర స్థాయికి తీసుకెళ్తోందనే అభిప్రాయం వినిపిస్తోంది. భాష నుంచి పాత్ర స్వభావం, హింసాత్మక టోన్, విజువల్ ప్రెజెంటేషన్ వంటి అంశాలు ఈ సినిమాను మెయిన్ కమర్షియల్ సినిమాల కంటే భిన్నంగా నిలబెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కూడా ఇదే సంకేతాలను బలపరుస్తోంది. ఈ నేపథ్యంలో యువ నటి మౌనిక రెడ్డి ఒక ఇంటర్వ్యూలో చెప్పిన ఆడిషన్ ఎక్స్‌పీరియెన్స్ ఇంట్రెస్టింగ్ డిస్కషన్ కు దారితీసింది. ఆడిషన్ టైమ్ లో ఎదురైన సంభాషణల తీవ్రత తనకు కంఫర్ట్ గా అనిపించకపోవడంతో ఆ ప్రాజెక్టును కంటిన్యూ చేయలేకపోయానని వెల్లడించింది. ఈ కామెంట్స్ సినిమా కంటెంట్ గురించి అఫీషియల్ ఇన్ఫర్మేషన్ కాకపోయినా, ఈ సినిమా ఎంత రా మరియు అన్‌ఫిల్టర్డ్ టోన్‌లో ఉండబోతోందనే డిస్కషన్ ను మరింత పెంచాయి. దీంతో ఇండస్ట్రీలో ది ప్యారడైజ్ సినిమాకు ఏ సర్టిఫికెట్ వచ్చే అవకాశాలపై డిస్కషన్ జరుగుతోంది. ఒకప్పుడు ఏ సర్టిఫికెట్ అంటే ఫ్యామిలీ ఆడియన్స్ మార్కెట్ కోల్పోయే ప్రమాదంగా భావించేవారు. అయితే ఓటీటీ యుగంలో పరిస్థితి కొంత మారింది. అడల్ట్ టోన్ ఉన్న కంటెంట్‌కు యూత్ ఆడియన్స్ లో అంగీకారం పెరగడం, డిజిటల్ వ్యూయింగ్ అలవాట్లు మారడం వల్ల మేకర్స్ ఇప్పుడు నిర్దిష్ట ప్రేక్షక వర్గాన్ని టార్గెట్ గా చేసుకుని సినిమాలు రూపొందించే ధోరణి పెరిగింది.



# గ్రేలో గ్లామర్ ఓవర్‌లోడ్.. సోనం బాజ్వా ఫిట్‌నెస్ లుక్ ట్రెండింగ్!

పంజాబీ బ్యూటీ, సినీ నటి సోనం బాజ్వా తన అద్భుతమైన అందం, పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా తన వర్కవుట్ అండ్ గ్లామరస్ ఫోటోషూట్‌కు సంబంధించిన పిక్స్ పోస్ట్ చేస్తూ అభిమానులను అలరించింది. "ఈ షూట్‌లో నచ్చిన ఫోటోలు చాలా ఉన్నాయి.. కాస్త భరించండి" అంటూ సరదా క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన ఈ పిక్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆమె ఫిట్‌నెస్ డెడికేషన్, సమ్మోహన పరిచే రూపం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్పోర్టీ అండ్ గ్లామరస్ లుక్‌లో సోనం: ఈ సరికొత్త ఫోటోషూట్‌లో సోనం బాజ్వా మినిమలిస్ట్ గ్రే కలర్ స్పోర్ట్స్ బ్రా, మ్యాచింగ్ హై-వేస్టెడ్ స్కర్ట్‌తో పాటు చార్కోల్ హూడీ ధరించి కనిపించింది. ఇక మరొక ఫోటోలో లైట్ కలర్ అథ్లెటిక్ షార్ట్స్, రెడ్ బాక్సింగ్ గ్లోవ్స్‌తో 'బీస్ట్ మోడ్' వర్కవుట్ థీమ్‌లో మెరిసిపోయింది. గోడకు ఆనుకుని, సాఫ్ట్ లైటింగ్ వెలుగులో ఆమె ఇచ్చిన స్పోర్టీ పోజులు ఆమెలోని పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌ను, గ్లామర్‌ను ఎలివేట్ చేస్తున్నాయి. మోడల్‌గా మొదలై పంజాబీ క్వీన్‌గా గుర్తింపు: ఉత్తరాఖండ్‌లో జన్మించిన సోనం బాజ్వా, 2012 ఫెమినా మిస్ ఇండియా పోటీలలో పాల్గొని మోడల్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. 2013లో 'బెస్ట్ ఆఫ్ లక్' సినిమాతో పంజాబీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. ఇక 'క్యారీ ఆన్ జట్టా 2', 'హోన్సా రఖ్' వంటి వరుస బ్లాక్‌బస్టర్ సినిమాలతో పంజాబీ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా నిలిచింది. పీటీసీ పంజాబీ ఫిల్మ్ అవార్డ్సులో ఉత్తమ నటిగా అవార్డును కూడా గెలుచుకుంది.



H.NO. 11-80, NETHAJINAGAR, CPM OFFICE ROAD, NANDIGAMA, KRISHNA, ANDHRA PRADESH - 521185.ANNAPURNA PENUGONDA, D. NO. 26-3-60, NRP ROAD. OPP. MIRAJ THEATRE OUT GATE, GANDHI NAGAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520004.ANU GRAPHICS Printing Press (Name & Address) D.NO. 26-3-60, NRP ROAD. OPP. MIRAJ THEATRE OUT GATE, GANDHI NAGAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520004.